17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 17 మార్చి 2024 | పేజీలు 13

అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే

## ఆంధ్ర రాష్ట్ర అవతరణ

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణకు శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం కృషి ఎనలేనిదన్నారు. 1901 మార్చి 16న మద్రాసు జార్జి టౌన్ అణ్ణపిళ్లై వీధిలో పొట్టి



శ్రీరాములు జన్మించారని, ఆనాడు మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతం పట్ల ప్రదర్శిస్తున్న తీరును గమనించి మద్రాసు నగరంపై ఆంధ్రుల హక్కు ఉందని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ద్వారానే ఆంధ్ర జాతికి న్యాయం జరుగుతుందని భావించి 1952 అక్టోబర్ 19న తేదీన మద్రాసులోని మైలాపూరులో నిరాహార దీక్షకు పూనుకున్నారని తెలిపారు. చివరకు 1952 డిసెంబర్ 15 అర్ధరాత్రి పొట్టి శ్రీరాములు తన ఆశయసాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యారని, అంతేగాక స్వాతంత్ర ఉద్యమంలో

మిగతా 2లో



### తాడిపత్రి గడ్డపై

## వైసీపీ జెండా ఎగుర వేస్తా

### - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి గడ్డపై మరోసారి వైసీపీ జెండా ఎగురవేస్తానని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరోసారి నా మీద ఉన్న నమ్మకం తో వరుసగా రెండోసారి తాడిపత్రి టికెట్ కల్పించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు ఇచ్చిన అవకాశం వైయస్సార్ కుటుంబంతో ఉన్నఅనుబంధమేనని అన్నారు. ఏది ఏమైనా మన కార్యకర్తలు, నాయకుల అండ తో వైసిపి పార్టీని గెలుస్తుందని తెలియజేశారు.

### మోగిన ఎన్నికల

# నగారా...



- అమలులోకి వచ్చిన ఎలక్షన్ కోడ్..
- జిల్లాలో వేడెక్కిన ఎన్నికల వాతావరణం..
- ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్...
- మే 13న పోలింగ్.. జూన్ 4న కౌంటింగ్
- జూన్ 6న ముగియనున్న ఎన్నికల ప్రక్రియ...
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 శాసనసభ, రెండు పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నిక

**2024 సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల నగారా మోగింది. కేంద్ర ఎన్నికల కమిషన్ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు మీడియా ముఖంగా ఎన్నికల నిర్వహణ వివరాలను వెల్లడించింది. దీంతో రాష్ట్రంలోని 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 శాసనసభ, రెండు పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి.**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

నాల్గవ విడతలో జరగనున్న ఎన్నికల ప్రక్రియకు ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. ఏప్రిల్ 25వ తేదీన నామినేషన్ల స్వీకరణ, 26న పరిశీలన, 29న ఉపసంహరణకు అవకాశం కల్పించారు. మే 13వ తేదీన ఎన్నికల పోలింగ్ నిర్వహించి జూన్ 4న కౌంటింగ్ చేయనున్నారు. జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు.

03 పేజీలో



## బిజెపిలో చేరిన వైసీపీ రెబల్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

### పురందేశ్వరి ఆధ్వర్యంలో బిజెపిలోకి రాయదుర్గం ఎమ్మెల్యే కాపు కుటుంబం

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో రాయదుర్గం వైఎస్ఆర్సిపి రెబల్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి, బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, దివంగతి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి రాయదుర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు.

మిగతా 4లో

## కనేకల్లులో మాజీ మంత్రి కాలవ ప్రచారం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**



రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని కనేకల్లు మండల కేంద్రం మండల వ్యాప్తంగా శనివారం రెండవ రోజు రాష్ట్ర మాజీ మంత్రి రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావాలని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించాలని ఉద్దేశంతో నారా చంద్రబాబు

మిగతా 3లో

నన్ను ఆశీర్వదించండి.. అమిలినేని సురేంద్రబాబు పిలుపు



## మీలో ఒకడిగా ఉండటానికే వచ్చా

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తతో పాటే మీలో ఒకడిగా ఉండటానికే రాజకీయాల్లోకి అందులోను వెనుకబడిన కళ్యాణదుర్గం అభివృద్ధి చేయడానికే ఇక్కడికి వచ్చానని అందుకోసం ప్రతి ఒక్కరూ ఆదరించి ఆశీర్వదించాలని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. శనివారం కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని కంబదూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంబదూరు మండల తెలుగుదేశం పార్టీ సమావేశానికి కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయనకు అడుగడుగునా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు

మిగతా 04

## అనంతలో బలిజల రహస్య సమావేశం



- బలిజల విందు రాజకీయం
- రహస్యంగా సమావేశం
- బలిజలకు సీటు కేటాయించకపోవడంపై రహస్యమంతనాలు
- రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతున్న బలిజలు
- అనంతలో సమావేశంపై భిన్న అభిప్రాయాలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురంలో బలిజలు రహస్య సమావేశాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. విందు రాజకీయానికి తెర లేపారు.

మిగతా 3లో

## రాయదుర్గం పట్టణంలో 15వ వార్డులో వాటర్ ట్యాంకులను ప్రారంభించిన మెట్టు..

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:** వాక్ విత్ మెట్టు లో భాగంగా గౌరవనీయులు మాజీ ఏపీఐఐసీ చైర్మన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి 15వ వార్డులో రెండు త్రాగునీరు వాటర్ ట్యాంకులను ప్రారంభిచారు. ప్రజలను సమస్యలు అడిగి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర రెడ్డి , టౌన్ కన్వీనర్ , మున్సిపల్ చైర్మన్ పోరాళ్ళు శిల్ప, వైస్ చైర్మన్ , వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, వార్డు ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు,వైసిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ వేళలు
ఇఫ్తార్ ( సాయంత్రం)
6.31 ( గురువారం )
సహారీ ( ఉదయం)
5.11 ( శుక్రవారం )

## వివాహానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం



శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండలం ఆనందరావుపేట గ్రామంలో నివాసం ఉంటున్న నారాయణమ్మ, జయ రాం దంపతుల కుమారుడు హనుమంతు వివాహానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు శనివారం రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. దండు శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరమని వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహకార్యదర్శి బండి పరుశురాం, యస్టీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సాకే అనీల్ ,శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున ,బెస్త సాధికార కమిటీ పార్లమెంట్ అధ్యక్షులు బెస్త అమర్ నాథ్, తెలుగు యువత మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, ప్రసాద్ నాయక్, శీనాయక్, నరసింహ నాయక్, దండు ప్రకాష్,సతీష్ రాయల్, జంఘంశేట్టినవీన్, రామదాసు, సురేష్, మెండెం చిన్న ఎర్రిస్వామి, రామచంద్ర, ఆదినారాయణ, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు తోనే సాధ్యం ..

### బండారు శ్రావణి శ్రీ



గార్లదిన్నె మేజర్ న్యూస్ :మండలంలో కేశవాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ గుడిలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ . ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి . ఆలం నరస నాయుడు పాల్గొన్నారు . అలాగే కేశవాపురం గ్రామంలో లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు శ్రావణ శ్రీ మాట్లాడుతూ ...టిడిపి అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా లబ్ధి చేకూరుతాయో వివరిస్తూ కరపత్రాలు ఓటర్లకు పంపిణీ చేశారు తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి లతో కలసి అధికారంలోకి వస్తుందని ప్రజా సమస్యలు పరిష్కరించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఒక్కరూ మద్దతు పలికి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు తెలుగుదేశం కార్యకర్తలు సమన్వయంతో సమిష్టిగా పోరాడి 2024లో సింగనమలలో టిడిపి జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోలె పాండు , ఇల్లూరు రామాంజనేయులు , బాలకృష్ణ, నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు సేవలు, ప్రాణ త్యాగం మరువలేనివి

### పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ అభిప్రాయపడ్డారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శనివారం పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలు, ప్రాణత్యాగం గురించి కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకొని విధుల్లోపునరంకితం అవుదామని అదనపు ఎస్పీలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎస్ లక్ష్మినారాయణరెడ్డి, ఆర్ ఐ రాముడు, ఏఒ శంకర్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, తేజ్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలి



విడపనకల్లు, మేజర్ న్యూస్ : ఈ నెల 18వ తేదీ నుంచి జరగబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో మినరల్ వాటర్, వెలుతురు కనిపిం చేలా లైట్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బాణాల రాజశేఖర్ తెలిపారు. విద్యార్థులకు ఇబ్బంది కలిగించేలా పరిస్థితి రాకూడదన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పల్లకి సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహ స్వామి మూలవిరాట్ కు పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు తీర్చారు. సతీ సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి, భాజా భజంత్రీల నడుమ ఉత్సవ మూర్తులను ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం వద్ద కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నాగేంద్ర, నరసింహులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల పరిధిలోని దైవాల మడుగు చందన గ్రామాల సమీపన శనివారం తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను సీఐ నాగార్జున రెడ్డి సీజ్ చేశారు. అనంతరం రెండు ఇసుక ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్ వద్దకు తరలించారు.

## మృతుల కుటుంబానికి అండగా మేమున్నామంటూ నివాళులర్పించిన మెట్టు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : శనివారం గుమ్మగట్ట మండలం నేత్రపల్లి గ్రామం వాస్తువ్యులు దేవరెడ్డిపల్లి గోవింద రెడ్డి స్వర్గస్తులయ్యారు. గోవిందరెడ్డి మృతి చెందారన్న విషయాన్ని తెలుసుకొన్న రాయదుర్గం నియోజకవర్గం సమన్వ యకర్త మెట్టు గోవింద రెడ్డి మృత దేహానికి పూల మాల వేసి నివా ళులు అర్పించి, వారి కుటుంబ సభ్యుల పరిస్థితులు స్థితిగతులపై ముఖాముఖిగా మాట్లాడి తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే ఆంధ్ర రాష్ట్ర అవతరణ

మొదటి పేజీ తరువాయి

కూడా శ్రీ పొట్టి శ్రీరాములు గాంధీ మార్గంలో నడిచి అనేక ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించి స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తింపబడ్డారని తెలిపారు. వీరి జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన ముఖ్య కారకులు అయ్యారని తెలిపారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు తన జీవితాంతం కృషిచేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, బిసి సంక్షేమ శాఖ డిడి ఖుష్బూ కొఠారి, ఎస్డీసి ఆనంద్, హ్యాండ్లూమ్స్ అభివృద్ధి అధికారి బసవరాజు, కలెక్టరేట్, బిసి సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరుట్ల రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయ హుండీను లెక్కించనున్నట్లు సమూహ ఆలయ కార్యనిర్వహణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. శనివారం ఆయన హుండీ లెక్కింపు వివరాలను విలేకరులకు వెల్లడించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహా రథోత్సవం సందర్భంగా రామలింగేశ్వర స్వామికి భక్తులు సమర్పించిన నగదు కానుకలను 2024 మార్చి 18 ( సోమవారం ) లెక్కించనున్నట్లు తెలిపారు. దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో, పోలీసు శాఖ ఆధ్వర్యంలో హుండీ లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించను న్నట్లు వెల్లడించారు. హుండీ లెక్కింపు కార్యక్రమానికి భక్తాదులు, గ్రామస్తులు పాల్గొనాలని సమూహ ఆలయ కార్యనిర్మాణాధికారి అంగదాల కృష్ణయ్య కోరుతున్నట్లు తెలిపారు.

## ప్రతిభకు దర్పణం... విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

### - జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఏర్పాటు చేసిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనకు జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ హాజరై తిలకించారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ పర్యావరణహితాన్ని కోరుతూ ప్రదర్శించిన బాల సైంటిస్టుల ప్రాజెక్టులు ఆలోచింపజేశాయని ముఖ్యంగా చిన్నారులు చేసిన రకరకాల ప్రాజెక్టులు వారి ప్రతిభకు దర్పణం పట్టిందన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు వేదికగా నిలుస్తాయని, విద్యార్థులు నిత్యం బంగారు కలలు కనాలని, వాటిని సహకారం చేసుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించి చిన్నారులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, సీనియర్ నాయకులు కసాపురం నందా, కత్తుల వీధి అంజి, ఆటో రామకృష్ణ, అనిల్ కుమార్, అమర్, లారెన్స్‌లు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ సమావేశం ముఖ్యఅతిథిగా హాజరైన నారా చంద్రబాబు నాయుడు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్, లబ్బీపేట నందు ఏర్పాటు చేసిన జనరల్ ఎలక్షన్ సమ్మిట్ 2024 ముఖ్యఅతిథిగా మాజీముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంకు టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పోసాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బి ఎస్. కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, కార్యదర్శులు తదితరులు పాల్గొని ఎలక్షన్స్ లో సూచనలు నామినేషన్ పోలీస్ యొక్క విధి విధానాలు చర్చించడం జరిగింది. ఎలక్షన్ కమిషన్‌తో, ఎలక్షన్ ఆఫీసర్లతో అందుబాటులో ఉండాలని చర్చించారు. సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు లాయర్లకు వరాలు ప్రకటించారు. న్యాయవాదులకు నెలకు 7500 కింద లా నేస్తం కింద ప్రతి నెల ఇచ్చేటట్లు, ప్రతి న్యాయవాదికి ఇండ్ల స్థలాలను ప్రభుత్వ వచ్చిన వెంటనే ప్రకటిస్తానని, ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తానని, న్యాయవాదులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 15లక్షల వరకు కల్పిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్టు సహాయం



తాడిపత్రి మేజర్ న్యూస్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈనెల 18 వ తేదీ నుంచి జరగనున్నాయి. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని రమణ మహర్షి ఆశ్రమం లో ఉన్న విద్యార్థులకు శనివారం ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, పెన్నులు, వాటర్ బాటిల్ సామాగ్రిని ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో విజయం సాధించాలని, మునుముందు ఉన్నత చదువులు చదివి పై స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు హుస్సేన్ భాష, మావలి,బంటు బాబా వలి, మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**అనంతపురం రూరల్ సర్పంచ్ ఉదయ్ శంకర్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధి లోని అనంతపురం రూరల్ మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నామని రూరల్ సర్పంచ్ ఉదయ్ శంకర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం రూరల్ మండల పరిధిలో నీటి సరఫరాకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నగర శివారులోని నూతన ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి కృషితో తమ పంచాయతీ పరిధిలో తొమ్మిది వేల వరకు ఇల్లు ఉన్నాయని వాటిలో ప్రస్తుతం ప్రారం భించిన ట్యాంకు ద్వారా 60 వేల ఇళ్లకు పూర్తిస్థాయిలో నీరు సరఫరా అవుతాయ న్నారు. మరో రెండు ట్యాంకులను త్వరలోనే ప్రారంభించి వాటి ద్వారా మిగతా ఇళ్లకు కూడా నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. తమ పంచాయతీ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో నీటిని అందించేందుకు అని ఏర్పాట్లు చేసామని తెలిపారు. ప్రస్తుతం వేసవికాలం నడుస్తున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# లారీ ఢీకొని మహిళకు గాయాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర్ శివారులోని కేఎంకే ఫంక్షన్ హాల్ వద్ద రోడ్డు



దాటుతున్న మహిళను లారీ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. నగరంలోని గుల్జార్ పేట కు చెందిన సారాబీ కు తీవ్ర గాయాల య్యాయి. తమ సమీప బంధువు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆమె జాతీయ రహదారిపై ఆటో దిగి రోడ్డు దాటుతున్న సమయంలో లారీ వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అనంతలో బలిజల రహస్య సమావేశం

మొదటి పేజీ తరువాయి

నగరంలోని గంగా గౌరి సినిమా థియేటర్ సమీపంలో ఉన్న ఓ హోటల్ లో రహస్య



సమావేశము ఏర్పాటు చేశారు. వారు ప్రత్యేకంగా విందును ఏర్పాటు చేసి అందరూ కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు ప్రకాశం జిల్లాలలో ఉన్న బలిజలకు కనీస సీట్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖరారు చేయకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ఈ సమావేశం ప్రధాన అంశమని తెలిసింది. ఈ సందర్భంగా ఆయా జిల్లాలలో అధిక సంఖ్యలో బలిజలు ఉన్నప్పటికీ వారికి సీటును కేటాయించకుండా ఎందుకు నిర్లక్ష్యం చేశారు అనే అంశానికి సంబంధించి ప్రధానంగా చర్చ కొనసాగింది. ఆయా నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున బలిజలు ప్రభావితం ఉన్నప్పటికీ వాటికి కనీస ప్రాధాన్యత కూడా కల్పించకపోవడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో 50 వేలకు పైగా బలిజలు ఉన్నారని వారికి ప్రాధాన్యత కల్పించకపోవడం దీంతోపాటు ఆయా నియోజకవర్గాల్లో వారు ప్రధాన భూమిక పోషిస్తున్న వారికి అవకాశం కల్పించకపోవడం ఏంటని వారు సందిగ్ధంలో పడ్డారు. ఆయా జిల్లాల పరిధిలో అధిక సంఖ్యలో బలిజలు ఉన్నప్పటికీ వారిలో కనీస ప్రాతిపదికన కూడా సీట్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేటాయించలేదని దీంతో రానున్న తెలుగుదేశం పార్టీ ప్రకటించే అభ్యర్థుల లో బలిజల ప్రాధాన్యత క్రమం ఏంటో చూసుకుంటామని వారు హెచ్చరించారు. వారు కూడా సీట్లను కేటాయించకపోతే ఆయా పార్టీలపై మూకుమ్మడిగా సహాయ నిరాకరణ చేద్దామని నిర్ణయించుకున్నారు. వీటిలో భాగంగా వారు ప్రతి నియోజకవర్గంలో 500 మంది నామినేషన్లు వెయ్యాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. దీంతో వారు ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థుల మధ్య ఇబ్బందులకు గురిచేయాలని ప్రధాన అంశంతో 500 మంది నామినేషన్లు దాఖలు చేయాలని నిర్ణయించుకున్నారు. అత్యంత రహస్య సమావేశం కావడంతో మీడియా ప్రతినిధులకు కానీ ఇతర వ్యక్తులకు కానీ అనుమతి అందించలేదు. అయితే తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ప్రకటన అనంతరం తమ భవిష్యత్తు ప్రణాళికను ప్రకటించనున్నట్లు సమాచారం.

# జగనన్న నెరవేర్చిన దశాబ్దాల కల

**ప్రజల చిరకాల స్వప్నం శింగనమల చెరువు లోకలైజేషన్**

**చారిత్రక విజయానికి నిదర్శనం స్థూపం**

**ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.**



**శింగనమల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అనేక ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు పరిపాలించినా శింగనమల చెరువు లోకలైజేషన్ చేసిన వారు లేరని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే, నాలుగున్నర దశాబ్దాల ప్రజల కలను నెరవేర్చారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శింగనమల రంగరాయల చెరువు లోకలైజేషన్ సాధించ డంతో ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకొని మరువకొమ్మలో నియోజకవర్గ రైతులు ఏర్పాటు చేసిన స్థూపాన్ని ఆమె ప్రారంభిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శింగనమల రంగరాయల చెరువు జిల్లాలోనే అతి పెద్దదన్నారు. ఈ చెరువులో నీరు ఉంటే భూగర్భ జలాలు పెరిగి చుట్టుపక్కల అనేక గ్రామాల రైతన్నలు వ్యవసాయం చేసుకోవటానికి అనుకూలంగా ఉంటుందన్నారు. గతంలో లోకలైజేషన్ అనే వాటిని రాజకీయ పార్టీలు 1978 నుంచి ఎన్నికల హామీగా మార్చేశారన్నారు. ఒకానొక దశలో టిడిపి హయాంలో లోకలైజేషన్ జీవో తెచ్చామని ప్రచారం చేసుకున్నారన్నారు. ప్రజలు వారిమాటలు నమ్మలేదన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి, ఆలూరు రమణారెడ్డి, ఎర్రి స్వామి రెడ్డి, నాటక అకాడమీ చైర్మన్ ప్రమీల,ఎన్ వి నారాయణ, చెన్నకేశవులు ,బొమ్మన భాస్కర్ రెడ్డి, వైయస్సార్సీపి మండల కన్వీనర్ చిక్కాల బాలకృష్ణ, కంచిరెడ్డి భాస్కర్ రెడ్డి,శెట్టిపల్లి నరసింహారెడ్డి ,నాగవర్ధన్ రెడ్డి, బండి లలిత కళ్యాణి, మట్ల గొంది శివమ్మ ,వెంకట రమణ, దిద్దేకుంట భాస్కర్ రెడ్డి, ఎం వీరాంజనేయులు, బెస్త ప్రసాద్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



**యాడికి, మేజర్ న్యూస్ :** చవ్వా గోపాల్ రెడ్డి ఏర్పాటుచేసిన సిఎ ఎన్ఆర్ ట్రస్ట్ టైలరింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల మహిళలకు ఎంతో ఉపయోగప డుతుందన్నారు. శనివారం మండల పరిధిలోని పిన్నేపల్లి గ్రామ స్తుల కోరిక మేరకు శిక్షణ సెంటర్ ను టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఎస్సీ కాలనీలో ప్రారంభించారు. ఇందుకు మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ, పిన్నెల్లి బూత్ కన్వీనర్ సూర్యనారాయణ, ఎస్సీ సెల్ కన్వీనర్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకుడు నరసింహులు, సూరి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## శింగనమల నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు



**శింగనమల మేజర్ న్యూస్ :** సామాజిక సమీకరణలో భాగంగా.. శింగనమల మండలం సి. బండమీద పల్లి గ్రామానికి చెందిన యం. వీరాంజినేయులు (మాది గ)ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇడుపుల పాయలో ప్రకటించారు. మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి ఒక నిరుపేద కుటుంబానికి చెందిన యం. వీరాంజనే యులను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించ డాన్ని హర్షిస్తున్నామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చెప్పారు. వీరాంనేజియులుకు సహకరిస్తామని, అదేవిధంగా 2019 లో అత్యదిక మెజారిటీతో గెలిచిన విధంగా 2024 లో అదే మెజారిటీ తో గెలిపించుకొని జగనన్నకు గిఫ్ట్ గా ఇస్తామని అన్నారు. జగనన్నకు రుణపడి ఉంటాము: యం. వీరాం జినేయులు ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తనను ఎమ్మె ల్యే అభ్యర్థిగా ప్రకటించడం చాలా గొప్ప విషయమని, ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ప్రతిపా దించిన ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతికి, ప్రభుత్వం విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డికి రుణపడి ఉంటానని వీరాంజనేయులు అన్నారు. నిరుపేద కుటుం బానికి చెందిన తనకు ఈ అవకాశం ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ నాయకు లను, కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# కనేకల్లులో మాజీ మంత్రి కాలవ ప్రచారం

మొదటి పేజీ తరువాయి

నాయుడు ప్రత్యేకంగా పథకాలను రూపొందించారని తెలిపారు. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దేందుకు ఆయన తీసుకున్న అంశాలు ఎంతో ఉన్నతమైనవని తెలియజేశారు. యువత అన్ని రంగాలలో రాణించాలంటే వారికి ఉద్యోగ అవకాశాలతో పాటు నైపుణ్యాలలో ప్రత్యేక శిక్షణ అందించడమే లక్ష్యం అనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే మరోసారి రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తెలియజేస్తూ తన ప్రచార హోరును కొనసాగించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## శ్రీ హరిహరపుత్ర దేవాలయ మూలవిరాట్‌కు వెండి కిరీటం బహూకరణ



**అనంతపురం, మేజర్ న్యూస్ :** పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ హరిహరపుత్ర దేవాలయంలో ఉన్నటువంటి మూల విరాట్ కి అనంతపురం పట్ట ణానికి చెందిన జి రాము వెండి కిరీటంను అందిం చారు. అందులో భాగంగానే వేకువ జామున స్వామివారికి పలు రకాల పూలతో పాలతో అర్చన లు, అభిషేకాలు చేసి స్వామివారిని అలంకరిం చారు. ప్రతి శనివారం లాగానే సాయం భజనలు చేసిన భక్తాదులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురు స్వాములు, భక్తాదులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోగిన ఎన్నికల నగారా...

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎన్నికల వాతావరణం నెలకొంది. పార్టీ టికెట్లు ఖరారైన అభ్యర్థులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎన్నికల గ్రౌండ్ వర్క్ పూర్తి చేస్తున్నారు. వైసిపి తాజాగా 14 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయగా.. జనసేన టిడిపి బిజెపి కూటమి ఉమ్మడి జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.

**అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్...**

శనివారం సాయంత్రం నుండే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎలక్షన్ షెడ్యూల్ రావడంతో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు కోడ్ వర్తించనుంది. రాజకీయం పార్టీల నాయకులు అధికారులు ఇక ఎన్నికల కోడ్ తప్పక పాటించాల్సిందే. కోడ్ ఉల్లంగించేవారు ఎంతటి వారైనా ఎన్నికల కమిషన్ చర్యలకు బాధ్యులు కావాల్సిందే.

# పదవ వార్డు ఎస్సీ కాలనీలో కల్వర్టు నిర్మాణ పనులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వైకాపా ప్రభుత్వం పట్టణముతో పాటు



మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, వైకాపా పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు అన్నారు. మేజర్ పంచాయతీ పరిధిలోని పదవ వార్డు ఎస్సీ కాలనీలో శనివారం కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత మాట్లాడుతూ కాలనీలో కల్వర్టు లేకపోవడంతో వాహన రాకపోకలు, పాదచారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తు చేశారు. వారి ఇబ్బందులను గుర్తించి కల్వర్టు నిర్మాణ పనులకు రూ. 1లక్ష పంచాయితీ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కల్వర్టు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అదేవిధంగా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదారును ఆదేశించారు. ఇప్పటికే పంచాయతీ పరిధిలోని అవసరమున్న ప్రతిచోట సిమెంటు రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలు, సిస్టం ట్యాంక్ లు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాసు, శర్మాస్, పార్టీ నాయకులు శంకర్, ఆటో శీన తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు పరిష్కారం
# అందించిన ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు



వెంకటరామిరెడ్డి నియోజకవర్గంలో ఎక్కడ కూడా మంచి నీటి సమస్య రాకుండానే ఉద్దేశంతోనే శనివారం జానకిరామ్ రెడ్డి ప్రజా నాయకుడు కత్తిరిమల చెన్నకేశవరెడ్డి తో చెప్పి మంచినీటి సమస్య ఎక్కువగా ఉన్నందున మీరు ఎలాగైనా వెంటనే సమస్య పరిష్కరించే దిశగా అడుగులు వేసి పామిడి పట్టణంలో పెన్నా నదిలో పరిష్కారం అవుతుందని అందులో భాగంగానే శుక్రవారం నూతన పంపు చెట్లు ఏర్పాటు చేశారు. అనంతరం జానకిరామ్ రెడ్డి చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే ఎమ్మెల్యే స్పందించి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నాడు. కలిసికట్టుగా పనిచేసే 2024లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసి నియోజకవర్గంలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, శోభ, మధుసూదన్ రెడ్డి, సర్పంచులు రామ్మోహన్ రెడ్డి, నాయకులు రజాక్, జిల్లా యూత్, ప్రధాన కార్యదర్శి చుక్కల సూరి, హరి, ఎం గౌస్, అబ్బో సాలెహ నగేష్ యాదవ్, జాఫర్, పుల్లా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన వైసీపీ రెబల్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

మొదటి పేజీ తరువాయి



దివంగత ముఖ్యమం త్రి రాజ శేఖర్ రెడ్డి మరణించిన అనం తరం ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వైయస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత రాయదుర్గం ఉప ఎన్నికల్లో మరొకసారి రాయదుర్గం శాసనసభ్యులు గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందారు. అనంతరం ఆ పార్టీలో కొనసాగుతూ గత ఎన్నికల్లో వైయస్సార్ ఎమ్మెల్యేగా గెలిచి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. అయితే కొద్దికాలంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాయ దుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, ఎమ్మెల్యే టికెట్ ప్రకటించకపోవడంతో రెబల్ ఎమ్మె ల్యే కాపు శనివారం విజయవాడలో బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో కాపు కుటుంబం బిజెపి లో చేరారు. రానున్న ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది. బిజెపి తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి పొత్తుల భాగంగా ఆయనకు సీటు మరోచోట ఎక్కడైనా కేటాయిస్తారా లేక ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తారా అనేది వేచి చూడాల్సి ఉంది.

# బాధితులకు సెల్ ఫోన్‌లను అందించిన ఎస్పీ

### బాధితులకు సెల్ ఫోన్లు ముట్టజెప్పడంలో అనంత ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మార్క్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శనివారం రూ. 83 లక్షల విలువ చేసే 311 సెల్ ఫోన్లు అందజేశారు. వీటిల్లో మిస్ అయినవి 268 కాగా... చోరీకి గురైనవి 43 మొబైల్ ఫోన్లు ఉన్నాయి అని అన్నారు. ప్రస్తుతం అందజేసిన వాటితో కలిపి ఇప్పటి వరకు అందజేసిన మొబైల్ ఫోన్లు 8620... వీటన్నింటి విలువ సుమారు రూ. 14.50 కోట్లు అని తెలియజేశారు. జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో జిల్లా పోలీసులు రాజీ పడలేదన్నారు. ప్రస్తుతం అందజేస్తున్న మొబైల్ ఫోన్లలో అనంతపురం జిల్లా నుండీ 259, శ్రీ సత్య సాయి 31, కర్నూలు10, కర్ణాటక 05, చిత్తూరు 03, తెలంగాణ 02, గుంటూరు జిల్లా నుండీ 01 సెల్ ఫోన్ రికవరీ చేశామన్నారు. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్పీ సూచించారు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనండి అని తెలియజేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాలలో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు... అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తించి దూరంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేసిన జిల్లా పోలీస్ ... చాట్ బాట్ సేవల ద్వారా బాధితులకు అనంత పోలీసుల ప్రత్యేక చొరవతో న్యాయం చేస్తున్నారు.

# మెట్టు సమక్షంలో
## టిడిపికి చెందిన పలు కుటుంబాలు చేరిక

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

గుమ్మగట్ట మండలం, కేపి దొడ్డి గ్రామానికి చెందిన 20మంది టిడిపికి చెందిన బీసీ ఎస్సీ కాలనీల కుటుంబాలు శనివారం వైసీపీ లోకి చేరారు. ఎర్రిస్వామి, సెట్టప్ప, మహేష్, సురేష్, తిప్పేస్వామి, ధనుంజయ, హరీష్, జయన్న , రామాంజనేయులు , నీంగప్ప వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి. పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.





# వైస్ ఎంపీపీ మనోహర శెట్టిని పరామర్శించిన మెట్టు గోవింద రెడ్డి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** బొమ్మనహల్ మండలం దర్గా హొన్నూరు గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ మనోహర్ శెట్టి ఆరోగ్యం బాగాలేక హార్ట్ సర్జరీ ఆపరేషన్ చేసుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా శనివారం ఉదయం వారి స్వగృహానికి వెళ్లి మనోహర శెట్టి ని ఆరోగ్య యోగక్షేమాలు గురించి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, విశ్రాంతి తీసుకోవాలని, సూచించిన రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లోకేష్ ఎంపీపీ పద్మా చంద్రశేఖర్ రెడ్డి, రాజ్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రమేష్, ఆలేరు రాజగోపాల్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి అనిల్ రెడ్డి,. రామకృష్ణ నుంకేష్ తదితరులు పరామర్శించడం జరిగింది.



# రాయదుర్గం పట్టణంలో 9వ వార్డులో పర్యటించిన మెట్టు..

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

వాక్ విత్ మెట్టులో భాగంగా గౌరవనీయులు మాజీ ఏపీఐఐసీ చైర్మన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి 9వ వార్డులలో పర్యటిస్తూ ఆత్మీయత పలకరింపు. ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్, మున్సిపల్ చైర్మన్ పోరాళ్ళ శిల్ప, వైస్ చైర్మన్ , వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, వార్డు ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు,వైసిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అమ్మ స్వచ్ఛంద సంస్థ విరాళం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అమ్మ స్వచ్ఛంద సంస్థ విరాళాన్ని అందజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ఛాంబర్ లో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రమణారెడ్డి రూ. 70 వేల విలువ చేసే ఆసుపత్రి కి సంబంధించిన మొబిలైజర్స్, ఆక్సిజన్ మాస్కులు తదితర వాటిని అందజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధిలో దాతల సహకారం ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవోలు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములుకు
# ఘన నివాళులు

**తాడిపత్రి మేజర్ న్యూస్ :**

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పట్టణంలోని పుట్లూరు రోడ్డు సర్కిల్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి శనివారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడి ప్రాణత్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు మహాపురుషుడు అని కొనియాడారు.







## మీలో ఒకడిగా
# ఉండటానికే వచ్చా

మొదటి పేజీ తరువాయి

చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది గొప్ప నాయకులను కంబదూరు మండలం ఇచ్చిందని, అందుకే ఈరోజు ప్రాంతం అభివృద్ధి చేయడం కోసమే ఈ కళ్యాణదుర్గం నుంచి పోటీ చేస్తున్నానని, నన్ను ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిచే అవకాశం ఇవ్వాలని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాంతం అభివృద్ధికి చర్యలు చేపడతామని, ఇక్కడే ఉండి ప్రజలతో మమేకమవుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కంబదూరు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా 'స్వస్త్ బాలక్ బాలికా స్వర్ణ' కార్యక్రమం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో హౌసింగ్ బోర్డు కాలనీ సెంటర్ నందు స్వస్త్ బాలక్ స్వర్ణ కార్యక్రమమును శనివారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ గుత్తి సిడిపిఓ డిల్లీశ్వరి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కృష్ణవేణి అంగన్‌వాడి వర్కర్ వెంకటలక్ష్మి, హెల్పర్ ముంతాజ్ బేగం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పోషకాహారము గురించి వివరంగా తెలిపారు. అలాగే ప్రీ స్కూల్ గురించి తెలియజేశారు.



పండ్లు, కూరగాయాలు తృణదాన్యాలు ప్రోటీన్లు పాల మరియు ఆరోగ్య కరమైన కొవ్వుల వంటి పోషకమైన ఆహారాలను తీసుకోవాల్సిందిగా చెప్పారు. ఈ ఆహారాలు పెరుగుదల మరియు అభివృద్ధికి, అవసరమైన పోషకాలను అందిస్తాయన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించుకోవాలని చెప్పడం జరిగింది.

## అనంతలో ఇంటర్నేషనల్ ఫిడే ఓపెన్ రేటింగ్ చెస్ టోర్నమెంట్

**అనంతపురం,మేజర్ న్యూస్ :** అనంతపురంలోని కనకదాస కల్యాణ మండపం వేదికగా ఈనెల 24న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి ఓపెన్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్-2024 పోటీలను ఏ1 చెస్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఆల్ అనంతపూర్ చెస్ అసోసియేషన్ మరియు ఆంధ్ర చెస్ అసోసియేషన్ సౌజన్యంతో లక్ష రూపాయలు నగదు బహుమతితో నిర్వహిస్తున్నారు. వివిధ కేటగిరిలో ప్రతిభ చూపి 20 మంది క్రీడాకారులను ఎంపిక చేస్తామని మొత్తంగా లక్ష రూపాయల నగదు బహుమతిని ఎంట్రీ ఫీజు రూపంలో భీమవరంలో జూన్ 04-09 వరకు జరగబోయే ఇంటర్నేషనల్ ఫిడే ఓపెన్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ -2024 పోటీల్లో పాల్గొంటారని ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాలను అనంతపురం జిల్లా క్రీడాప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ నరసింహారెడ్డి విడుదల చేశారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు 1000 రూపాయలు 8919315921 కు ప్రవేశ చెల్లించి , www.apchess.orgలో నమోదు చేసుకొని , ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనవచ్చని, మరిన్ని వివరాలకై టోర్నమెంట్ కోఆర్డినేటర్ 7893878177 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పావురాల జగదీష్ బాబు, ఆల్ అనంతపూర్ చెస్ అసోసియేషన్ చైర్మన్ బాలరాజు, టోర్నమెంట్ డైరెక్టర్ కిషోర్ నాయుడు, టోర్నమెంట్ కోఆర్డినేటర్ గోవిందరాజులు, చెస్ కోచ్ మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక

పరిగి, మేజర్ న్యూస్ : మండలంలోని హొనంపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కుటుంబాలు పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీతోనే న్యాయం జరుగుతుందని భావించి టీడీపీ పార్టీలోకి చేరిన వైసిపి పార్టీ నాయకులు బడుగు బలహీన వర్గాలకు అందరికీ న్యాయం జరిగేది ఒక తెలుగుదేశం పార్టీలోనేనని వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పరిగి మండలం హొన్నాం పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు, ప్రహ్లాద, లక్ష్మీపతి, మైలారప్ప, ఆర్ వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, రమేష్, కేశవులు, నారాయణప్ప తదితర వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పరిగి మండల మాజీ జెడ్పిటిసి బాలాజీ, హనంపల్లి మాజీ సర్పంచ్ మైలారప్ప. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పుట్టపర్తి వైకాపా అభ్యర్థిగా మరోసారి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి మేజర్ న్యూస్: రాబోవు ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి దుద్దుకుంటే శ్రీధర్ రెడ్డి పోటీ చేయనున్నారు. శనివారం వైకాపా అధిష్టానం ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేరును మరోసారి ప్రకటించింది. 1970 మే 27న జన్మించిన దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఎమ్మెస్సీ చదివారు. వైకాపా అభ్యర్థి శ్రీధర్ రెడ్డికి భార్య అపర్ణతోపాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2014లో హిందూపురం పార్లమెంటు నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన శ్రీధర్ రెడ్డి 2019లో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న శ్రీధర్ రెడ్డికి వైకాపా అధిష్టానం మరోసారి అవకాశం ఇచ్చింది.



## 10వతరగతి పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఈఓ

నల్లమాడ, మేజర్ న్యూస్ : ఈనెల 18 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ల కు సర్వం సిద్ధం చేసి నట్లు ఎంఈఓలు, చీఫ్ సూపర్ డెంట్లు తెలి పారు. ఈ సం సంద ర్భంగా మాట్లాడుతూ నల్లమాడ మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల పది పరీక్షల రాయడానికి రెండు పరీక్షా కేంద్రాలు కేటాయించడం జరిగింద న్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నల్లమాడ, ప్రభుత్వ ఎస్టీ ఆశ్రమ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేం ద్రంలో 293 రెగ్యులర్ విద్యార్థులు, 80 మంది ప్రవేట్ విద్యార్థు లు పరీక్షల కు హాజర వుతున్నారు. కాగా ప్రభుత్వ ఎస్టి ఆశ్రమ పాఠశాల యందు 154 మంది రెగ్యులర్ విద్యార్థులు, 38 మంది ప్రవేట్ విద్యా ర్థులు హాజరవుతు న్నారు. కాగా రెండు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అవస రమైన మౌలిక వసతు లు డ్యాయల్ డెస్క్, లైట్స్, ఫాన్స్ మరియు మంచినీటి సౌకర్యం కల్పించడమైనది. విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికా రులు వేమనారా యణ, సురేష్ బాబు, చీఫ్ సూపరిండెంట్లు సతీష్, బాలాజీ, డిపా ర్ట్మెంట్ అధికారులు వెంకట్ రెడ్డి, ఖాదర్ భాషా, రామాంజినే యులు పాల్గొన్నారు.



# ధర్మవరంలో టిడిపిని బతికించండి..

- పార్టీకి ద్రోహం చేసిన వారూ మా కొద్దు
- ధర్మవరంలో కదం తొక్కిన టీడీపీ శ్రేణులు
- సూరికి తప్ప ఎవరికి టికెట్ ఇచ్చినా.. గెలిపించుకుంటాం
- పార్టీని కాపాడిన పరిటాల శ్రీరామ్ వైపు చూడండి



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరంలో తెలుగుదేశం పార్టీకి, కార్యకర్తలకు తీవ్ర ద్రోహం చేసిన వ్యక్తికి టికెట్ ఇవ్వొద్దంటూ వేలాదిమంది పార్టీ శ్రేణులతో భారీ స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. పొత్తులో భాగంగా బీజేపీ నేత సూర్యనారాయణకు టికెట్ కేటాయిస్తున్నట్టు వార్తలు రావడంతో టీడీపీ శ్రేణులు ఆగ్రహించాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో ధర్మవరం చేరుకున్నారు. కాలేజీ సర్కిల్ నుంచి గాంధీ విగ్రహం వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. సూరి మాకొద్దు అంటూ నినాదాలతో హొరెత్తిం చారు. పార్టీని బ్రతికించాలంటూ నినదించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ధర్మవరంలో 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా ఉన్న సూరి... ఏ రోజు కార్యకర్తల్ని పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఒంటెద్దు పోకడలతో పార్టీని పూర్తిగా నాశనం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే 2019 ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత కనీసం నెల రోజులు కూడా ఉండకుండా కేతిరెడ్డి కాళ్లు పట్టుకుని కమిషన్లు ఇచ్చి కాంట్రాక్ట్ పనుల బిల్లులు మంజూరు చేయించుకొని బీజేపీలోకి వెళ్లిపోయారని విమర్శించారు. ఆ రోజు కార్యకర్తలు అనాదల్లా మారితే.. కష్ట కాలంలో పరిటాల శ్రీరామ్ ఇక్కడికొచ్చాడన్నారు. అప్పుడు కూడా తాము విజ్ఞప్తి చేస్తే.. చంద్రబాబు ఆదేశించిన తర్వాతనే శ్రీరామ్ వచ్చారని గుర్తు చేశారు. అప్పటి నుంచి నేటి వరకు కార్యకర్తలకు అండగా ఉంటూ ధర్మవరంలో పార్టీకి ఊపిరి పోశాడన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ టీడీపీ గెలిచే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. కానీ అధిష్టానం మాత్రం పొత్తులు అంటూ ఆ టికెట్ ఒక ద్రోహికి కేటాయిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పొత్తు ధర్మం ప్రకారం టికెట్ బీజేపీకి ఇస్తామంటే తాము అడ్డుపడమని.. కానీ పార్టీ ద్రోహికి టికెట్ ఇస్తామంటే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమన్నారు. టికెట్ ఇస్తే శ్రీరామ్ కు ఇవ్వాలని..పొత్తులో భాగంగా బీజేపీకి ఇవ్వాల్సి వస్తే.. సూరికి కాకుండా ఎవరికి ఇచ్చినా.. సహకరిస్తామన్నారు. సూరికి టికెట్ ఇస్తే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామన్నారు. అలాగే ఇక్కడ పార్టీ బ్రతికే పరిస్థితి లేదని పార్టీ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ధర్మవరంలో జరిగిన భారీ నిరసనతో అన్ని మండలాల్లోను నాయకులు బీజేపీ అభ్యర్థిగా సూరిపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోనుగుంట్ల విజయ్ కుమార్, కమతం కాటమయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు బీరే గోపాల్, కాచర్ల కంచన్న, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరిచే సుధాకర్, పురుషోత్తంగౌడ్ భీమనేని ప్రసాద్ నాయుడు, కొత్తపేట ఆది, రాళ్లపల్లి షరీఫ్, రాంపురం శీన, కత్తుల బాబ్జి, డాక్టర్ దలవాయి కుల్లాయప్ప, బొట్టు కృష్ణ, రాఘవరెడ్డి, పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు ప్రజలకు మార్గదర్శకులు కావాలి : డిఆర్ఓ

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఓటు వినియోగించుకోవడంలో విభిన్న ప్రతిభావంతులు సామాన్య ప్రజలకు మార్గదర్శకులు కావాలని జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య పిలుపునిచ్చారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా విభిన్న ప్రతిభావంతులకు, వయోవృద్ధులకు ఓటు హక్కు ప్రాధాన్యతతో పాటు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి శివ రంగ ప్రసాద్, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్, విభిన్న ప్రతిభావంతులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ వెంకటరమణ, విభిన్న హక్కుల సంక్షేమ సంఘం నాయకులు రామాంజనేయులు, ధనుంజయ, భూదేవి, రాధాబాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చే విభిన్న ప్రతిభావంతులు ,వయోవృద్ధుల సౌకర్యార్థం ఆయా ప్రాంతాలలో ర్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, నడవలేని వారికి మూడు చక్రాల కుర్చీ అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వాలు కల్పిస్తున్న ఈ సదవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఓటర్లను చైతన్యం కలిగించే క్రమంలో ఓటుహక్కు ప్రాధాన్యత ను తెలిపే ప్రచార గోడపత్రికలను డిఆర్ఓ కొండయ్య ఆవిష్కరించారు.



## ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇచ్చిన వైసీపీ అధిష్టానం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి మరోసారి అవకాశం ఇస్తూ వైసిపి అధిష్టానం జాబితా విడుదల చేసింది ఈ నేపథ్యంలో శనివారం తేరు కూడలి నందు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టి వైసిపి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. పుట్టపర్తి కేంద్రంగా జిల్లాను తీసుకొచ్చిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో చేశారని అధిష్టానం ఆయనను గుర్తించి మరోసారి టికెట్ ఇవ్వడం హర్షనీయమన్నారు. గత ఎన్నికల కంటే రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆయనను మరోసారి గెలిపించుకుని పుట్టపర్తి గడ్డపై వైసీపీ జెండా రెపరెపలాడిస్తామని, ఈ విజయాన్ని సీఎం జగన్ కు కానుకగా ఇస్తామని బుక్కపట్నం మండలం నాయకులు కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారం ప్రారంభించిన మాజీ మంత్రి పల్లె

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని తుమ్మలకుంట్ల పల్లి గ్రామంలో శనివారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎన్ని కల ప్రచారంను ప్రారం భించారు. పుట్టపర్తి టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి కోడలు సింధూ ర రెడ్డిని అధిష్టానం ఖరారు చేసింది. అం దులో భాగంగా వాస్తు ప్రకారం ఆయన ఎన్ని కల ప్రచారాన్ని నాయ కులు, కార్యకర్తలు తో కలిసి ప్రారంభించారు. అంతకుముందు తెలుగుదేశం నాయ కులు, కార్యకర్తలు, జనసేన నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి తెదేపా అభ్యర్థి పల్లె సుందరా రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థిం చారు. ప్రభుత్వం అధి కారంలో ఉన్న, లేకపో యినా తాను, తన కుటుంబం నిరంతర ము ప్రజల శ్రేయస్సు కోరేవారమని, ప్రజలు తమ కోడల్ని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, అబ్బులు, స్థానిక నాయ కులు, వెంక టేష్ నాయుడు, భాష, గంగిశెట్టి, నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.



# బీటెక్ విద్యార్థినికి ల్యాప్టాప్ అందించిన ఎమ్మెల్యే



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో ఎంతోమంది పేద విద్యార్థులను ఆదుకుంటూ మానవతా విలువలను పెంచుతూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మరోసారి తన దాతృత్వమును చాటుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఒకటవ వార్డుకు చెందిన శ్రీనివాసులు కుమార్తె ఎం రుక్మిణి అన్నమాచార్య యూనివర్సిటీలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతోంది. ఈ చదువులో తనకు లాప్టాప్ అవసరం ఎంతో ఉందని నాన్నకు తెలపడంతో, సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆ కుటుంబాన్ని పిలిపించి తన వంతుగా రూ.36000 విలువచేసే లాప్టాప్ ను విద్యార్థినికి అందజేశారు. విద్యార్థిని రుక్మిణి మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యే ల్యాప్టాప్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, తన చదువును ఉన్నత స్థాయిలో మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుకు పేదరికం ఎప్పుడూ అడ్డు కాదని, ప్రతి కుటుంబంలో ఉన్న పిల్లలందరినీ కూడా అవకాశం ఉన్నంతవరకు పై చదువులు చదివించిన నాడే తల్లిదండ్రులకు మంచి ఆస్తి, విద్యార్థులకు చదువే ఆస్తి అని వారు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బై ముతక రమణాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులకు పదోన్నతులు రావడం శుభదాయకం

**- డిఐఈఓ రఘునాథరెడ్డి, ఆర్ఐవో సురేష్ బాబు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జూనియర్ కళాశాలలో అధ్యాపకులకు పదోన్నతులు రావడం శుభదాయకమని డిఐఈఓ రఘునాథరెడ్డి, ఆర్ఐవో సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 197 మంది అధ్యాపకులకు ప్రిన్సిపాల్ గా పదోన్నతులు ప్రభుత్వం కల్పించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ఇందులో భాగంగా జోన్–%×జ% లో 54 మంది అధ్యాపకులకు ప్రిన్సిపాల్ గా పదోన్నతి లభించిందని, ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలో 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్త చెరువుకు జ్యోతిర్లత, పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సుదర్శన్ లు ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. అలాగే మొత్తం 12 కళాశాలలో ఆయా ప్రిన్సిపాల్ పదవీ బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. ఏళ్ల తరబడి ఆగిపోయిన ప్రిన్సిపాల్ పదోన్నతులను ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పదోన్నతను కల్పించడం అందరికీ ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మరింత మెరుగు పడటానికి చక్కటి అవకాశం వచ్చిందని తెలిపారు.

# రాజీ కేసులకు లోక్ అదాలత్‌లో చక్కటి పరిష్కారం

**- పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పిలుపు**



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్** రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ జడ్జి రాకేష్ పిలుపునిచ్చారు. శనివారం జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన పుట్టపర్తి లో జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఐ పి సి (సిసి లు )79 మద్యం సిసి కేసులు 7 మనోవర్తికేసులు ( ఎమ్ సి ) 2 యెస్ టి సి కేసులు 52 బాంక్ పి ఎల్ సి కేసులు 9 కేసులతో కలుపుకొని 149 కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించబడ్డాయి. యిందులో ఐ పి సి జరిణామా మొత్తం 1,59,500 రూపాయలు సీజ్డ్ అమౌంట్ కింద 38,200 రూపాయలు యెస్ టి సి కింద 10'400 బ్యాంకు ప్రి లిటీగషన్ కింద 96500 చెల్లింపుతో కేసులు పరిష్కారం కాబడ్డాయి. సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ మాట్లాడుతూ రాజీ కాదగ్గ కేసులకుచక్కటి పరిష్కార వేదికగా లోక్ అదాలత్ ను అభివర్ణించారు. పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరగడంతో కోర్టులకు పనిభారం అధికమవుతోందన్నారు.ఈ క్రమం లో లోక్ అదాలత్ ద్వారా రాజీకాదగ్గ కేసులకు పరిష్కారం చూపి అవార్డు కాపీ అందజేస్తున్నామన్నారు. ఇరు వర్గాలనులోక్ అదాలత్ లో విచారించి దోషాలను వారికి వివరించి భవిష్యత్తులో పునరావృత్తం కారాదని హెచ్చరికలు సైతం జారీ చేస్తుండడం తో వారి లో నేర స్వభావాన్ని తగ్గించేందుకు కూడా లోక్ అదాలత్ లు దోహదపడుతున్నాయని వివరించారు. లోక్ అదాలత్ లో సత్వర న్యాయం జరుగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి రాకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి న్యాయవాదులు రాజేంద్రప్రసాద్ రెడ్డి,లెక్కల యదుభూషన్, కృష్ణమూర్తి, ఇందిర, హరికృష్ణ గౌడ, నాగేంద్ర, పూజారి ప్రసాద్ , శ్రీనివాసులు, మౌనిక, క్రిమినల్ క్లర్క్ మారుతి కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌కు భూమి పూజ



**గార్లదిన్నె మేజర్ న్యూస్** మండల పరిధి లోని జంబుల దిన్నె గ్రామం నందు సింగనమల నియో జకవర్గ శాసనస భ్యురాలు జొన్నలగడ్డ పద్మావతి గతంలో ఆ గ్రామీణ ప్రజలకు శుద్ధ జల కేంద్రాన్ని గ్రామం నందు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నటువంటి హామీను నేడు భూమి పూజ పనులను సొంత నిధులతో మంజూరు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమని గ్రామీణ ప్రాంతానికి త్రాగునీరు సమస్య ఎక్కువగా ఉన్నందున శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి సురక్షితమైన నీరు అందించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరేందర్ రెడ్డి ఎంపీపీ వెంకట్ నారాయణ,వైస్ ఎంపీపీ కొంచెం రామ్మోహన్ రెడ్డి వైసిపి నాయకులు బిఎస్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

**- జిల్లా రవాణా అధికారి మధుసూదన్**

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ తెలిపారు. ఈనెల 18 నుండి 30వ తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులు తమ ఒరిజినల్ హాల్ టికెట్లను పల్లె వెలుగు బస్సులలో కండక్టర్ కు చూపించి తాము ఉండే స్థానం నుంచి పరీక్షా కేంద్రాల వరకు మరియు పరీక్షలు రాసిన తర్వాత వారి నివాసాలకు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ కిట్టు అందజేత



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని పురపాలక సంఘ ఆధ్వర్యంలో విధులు నిర్వర్తిస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు 50 మందికి శానిటరీ కిట్టుఅంద జేయ డం జరిగిందని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి బండి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేటలోని యువర్స్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర కార్యదర్శి జయరాం మాట్లాడుతూ యువర్స్ ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, ప్రభుత్వ పాఠశాలల లోని పేద విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేయడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ పోలా ప్రభాకర్, సి.కే రామాంజనేయులు, శాంద్బాషా తో పాటు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు 123వ జయంతి

**- గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లోని ప్రధాన శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలను పాఠకులు, సిబ్బంది నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి తెలుగు రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం గర్వకారణం అని తెలిపారు. అలాగే దళితులకు ఆలయ ప్రవేశం కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని తెలిపారు. తెలుగు ప్రజల మేలు కోసం ప్రాణ త్యాగం చేసిన మహాత్ముడు అని వారు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాములు గుర్తుపెట్టుకుని కృతజ్ఞతతో జీవించాలని తెలిపారు.గ్రంథాలయ సిబ్బంది శివమ్మ, రమణ నాయక్, గంగాధర్, సత్యనారాయణ, పాఠకులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతుల్లక్కు సరుకుల పంపిణి

**- తారక్ చేయూత ట్రస్ట్ అధ్యక్షులు రామాంజి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గీతా నగరంలో సూర్యనారాయణ నారాయణమ్మ అనే వృద్ధ దంపతులు జీవిస్తున్నారు. వీరికి సంతానం లేకపోవడంతో భర్త ఉన్నంతకాలం ఉన్నదానితో జీవనం కొనసా గించేవారు. కానీ కట్టుకున్న భర్త మృతి చెందడంతో అంత్రక్రియలు కూడా తారక్ చేత ట్రస్ట్ వారే నిర్వహించారు. తదుపరి ఒంటరి వృద్ధురాలైన నారాయణమ్మకు కడుపునిండా అన్నం పెట్టడానికి ఎవరు లేకపోవడంతో తారచేత ట్రస్ట్ సభ్యులందరూ కూడా ఆమెకు భరోసా ఇచ్చి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించడం జరిగిందని తెలిపారు. తారక్ చేత ట్రస్ట్ చేస్తున్న సేవలు ను అధికారులకు వద్ద నుండి ప్రశంసలు అందుకుంటున్నారు. ఏది ఏమైనా ఈ తారక్ చేయుత ట్రస్ట్ కు దాతలు కూడా సహకరిస్తే పేదరికం ను కూడా లేకుండా చేస్తామని తెలిపారు.

## రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుగా గంగాధర్ నియామకం



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రంగేపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంగాధర్‌ను రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుగా కాంగ్రెస్ పార్టీ నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ బాధ్యత మరింత పెరిగిందని నాపై నమ్మకం ఉంచి ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్మవరం అసెంబ్లీని టిడిపికి కేటాయించాలి

**-నిరసనలో పాల్గొన్న 25వ వార్డు ప్రజలు**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం అసెంబ్లీ టికెట్లు టిడిపికి కేటాయించి పార్టీని బతికించాలని 25వ వార్డు టిడిపి ఇన్చార్జి భీమనేని ప్రసాద్ నాయుడు కోరారు. కష్టాల్లో ఉన్న టిడిపికి అండగా నిలిచిన పరిటాల శ్రీరామ్‌కు టిడిపి టికెట్ కేటాయించా లని డిమాండ్ చేస్తూ ధర్మారం పట్టణం లో టిడిపి శ్రేణులు కదం తొక్కారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమానికి ప్రజలు సంపూర్ణ మద్దతు పలికి పరిటాల శ్రీరామ్ కు అండగానికి ఇచ్చారు. వీరంతా 25వ వార్డు టీడీపీ ఇంచార్జీ భీమనేని ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివచ్చారు. టిడిపి అధికారం పోగానే నాయకులు కార్యకర్తలను నట్టేట ముంచి తమ స్వార్థం కోసం బిజెపిలోకి వెళ్లిన గోనుగుంట్ల సూర్యనారాయణకు టికెట్ ఎలా ఇస్తారంటూ వారు ప్రశ్నించారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం - ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తెలిపారు. శనివారం మండలంలోని నాగినాయని చెరువు, గుడి పల్లి, తుంగోడు, వెలిదడకల గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఒక్క చాన్స్ పేరిట అధికారంలోకి వచ్చిన వైసిపి అన్ని విధాలుగా రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు వస్తాయన్నారు. వైసిపి అరాచక పాలన అంతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మరో రెండు నెలల్లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. వలస పక్షి కు మద్దతు ఇవ్వొద్దని ఎళ్ళ వేళల అం దుబాటులో ఉండే తనను ఆదరించాలని అన్నారు. ఈ సందర్భంగా 50 వైసిపి కుటుంబాలు నాగినాయని చెరువు తాండా లో సవితమ్మ సమక్షంలో పార్టీలో కి చేరడం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్ర, ఆంజినేయులు, మాజీ సర్పంచ్ బీలా నాయక్, రంగప్ప, సోమశేఖర్ రెడ్డి, వెంకట రమణ పాల్గొన్నారు.

## పుట్టపర్తి రూరల్ మండలంలో పల్లె సింధూర ప్రచారం



పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూర పుట్టపర్తి రూరల్ మం డలంలో ప్రచారం నిర్వహించారు. శనివా రం మధ్యా హ్నం టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రూరల్ మండల పరిధిలోని నిడిమామిడి గ్రామ పరిధిలో కల నిడిమామిడమ్మ, ఆంజనేయ స్వామి దేవాలయాలలో పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. నిడిమామిడి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వచ్చే ఎన్నికలలో ఓటు వేయాలని అభ్యర్థించారు. టిడిపి అభ్యర్థి పల్లె సింధూర వెంట భర్త వెంకట కృష్ణ కిషోర్ , తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మామిడి చెట్లు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని కప్పల కొండ గ్రామ సరిహద్దులో జరిగిన అగ్ని ప్రమాదంలో మామిడి చెట్లు కాలిపోయాయి. కప్పల బండ గ్రామా నికి చెందిన క్రాంతి, రోశయ్య చౌదరి లకు చెందిన ఆరు ఎకరాల భూమిలో తొమ్మిది సంవత్సరాల వయసు కలిగి న మామిడి చెట్లు శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపో యాయి. ఆకస్మికంగా జరిగిన అగ్ని ప్రమాదంలో మామిడి చెట్లతో పాటు రెండు స్టార్టర్లు, కేబు ల్ వైరు, డ్రిప్ పరికరాలు మంటలలో కాలిపోయాయని బాధిత రైతులు వాపోయారు.

## అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక వారోత్సవాలు

**తలుపుల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉడుమలకుర్తి పంచా యతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ దీప కళావతి ఆధ్వర్యంలో పౌష్టిక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ దీప మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక వారోత్సవాల్లో భాగంగా గర్భవతులు, బాలింతలు తీసుకో వాల్సిన పౌష్టిక ఆహారం గురించి వివరించారు. పౌష్టికాహారం తోనే తల్లి బిడ్డ క్షేమ మని, గర్భిణీలు పౌష్టికాహారం పనులు ఆకుకూరలు, కూరగాయలు పాలు గుడ్లు చేపలు మాంసం ఎక్కువ తీసుకోవాలని సూచించారు.వాటి వల్ల రక్తహీనత లేకుం డా సుఖ ప్రసవం జరుగుతుందన్నారు. బరువు తక్కువ పిల్ల లు పుట్టడం వల్ల వారి కి ఎలాంటి ఆరోగ్యం వచ్చిన తొందరగా కోలుకోలేరని పూర్తి అనారోగ్యానికి గురవు తారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సరిత, మమత, నీరజ, తేజస్విని, అమృత, లక్ష్మీనరసమ్మ, రమాదేవి, నవ భారతి పాల్గొన్నారు.



# రాష్ట్ర భవిష్యత్ చంద్రన్నతోనే సాధ్యం..

### - ఉమ్మడి పార్టీల అభ్యర్థి సునీల్ కుమార్



మడకశిర మేజర్ న్యూస్ : గడిచిన 5 సంవత్సరాల జగన్ పాలనలో ఆంధ్రరాష్ట్రం అభివృద్ధిలో వందసంవ త్సరాలు వెనుకబడి పోయిం దని మరల పూర్వవైభవం సంతరించుకొని అభివృద్ధి పథంలో దూసుకుపోవాలన్న చంద్రబాబుతో సాధ్యమవు తుందని ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం పట్టణం లోని పెనుకొండ రోడ్డులో నూతనంగా పార్టీ కార్యాల యాన్ని అభ్యర్థి సునీల్ తండ్రి మాజీ ఎమ్మెల్యే ఈరన్న లు సంయుక్తంగా ఉమ్మడి పార్టీ శ్రేణులతో కూడి ప్రారంభిం చారు. పేదలసంక్షేమ ,నిరుద్యోగులభవిష్యత్,నారీమణులను ఆర్థిక స్వావలంబన దిశలో పయనింప చేయడం లో భాగంగా బృహత్ సంక్షేమ పథకాలు చంద్రన్న సారథ్యం లో అమలు చేయబోతున్నా రని చెప్పారు. తద్వార శాస్వత సంక్షేమ పథకాలు అర్హ లైన ప్రతి లబ్దదారునికి చేర్చి ఇంటిల్లి పాది ఆనందంతో విరిసిల్లేలా రాజ్యాధి కారం చేపట్టబో తున్న కూటమిల ప్రభుత్వం చేపడుతుందన్నారు. దీనికి తోడు రాష్ట్రాన్ని అస్తవ్యస్త పాలనతో అభివృద్ధికి ఆమడ దూరంలో పడేసి, యువతకు భవిషత్ లేకుండా చేసి , ప్రజలను పక్క రాష్ట్రాలకు ఉపాది కోసం వెళ్ళేలా చేయడంతో పాటు పంచాయి తి వ్యవస్తను నిర్వీర్యం చేసి న జగన్ సర్కారును ఇంటి పంపిం చేందుకు జనం సిద్దం అవుతు వైకాపా ను వీడి కూటమి పార్టీ వైపు ఆకర్షితు లవుతు వరుస కడుతున్నా రన్నారు. ఈ నేపత్యంలోనే మడకశిర మండల పరిధి లోని చంద్రకచర్ల గ్రామ పంచాయితికి చెందిన మాజీ ఎంపిపి బొజ్జప్ప తోపాటు సర్పంచి దేవలాల్ నాయక్ ఆధ్వర్యంలో 300 మంది వైకాపాను వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారని తెలిపారు. పాలక పార్టీని వీడి టిడిపి లోకి వచ్చిన శ్రేణులకు అభ్యర్థి సునీల్, ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే ఈరన్నలు పసుపు కండువాను వేసి పార్టీకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా టిడిపి కండువా వేసుకున్న శ్రేణులు ఏక కంఠంతో త్రికరణ శుద్దితో పార్టీ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థి సునిల్ గెలుపుకు, అదే విధంగా చంద్రబాబు ను ముఖ్యమం త్రిని చేసేంత వరకు కలిసి కట్టుగా పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికారిక చేర్మేన్ పాండు రంగప్ప, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ శ్రేణులు బైక్ ర్యాలీ..



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజ కవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థిగా ప్రస్తు త సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి టికెట్ రావడంతో ఆ పార్టీ శ్రేణులు శని వారం నల్లమాడ బస్టాండ్ సర్కిల్ లోను వైయస్సార్ సర్కిల్లోనూ బాణసంచా పేల్చి వారి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవ ర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ విజయకేతనం ఎగరవేయడం ఖాయమని, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహ ర్నిశలు కష్టపడి పని చేసిన శ్రీధర్ రెడ్డిని రాష్ట్రంలో జగనన్న మరోసారి ముఖ్య మంత్రి చేయడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాల్సి ఉంటుందని సత్య సాయి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పోరకల రమణ, మండల కన్వీనర్ సూర్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు గంగిరెడ్డి జిల్లా పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల నాయకులు దొన్నికోట నాగరాజు నాయుడు, అశ్వర్థ, ఫీల్డ్ అసిస్టెంట్లు నాగరాజు, ఆశాది ఆదినా రాయణ, కార్యకర్తలు పాల్గొ న్నారు.

## వైసిపి నాయకుల సంబరాలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :**



పుట్టపర్తి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని రెండవసారి ఖరారు చేసిన అధి ష్టానం చేయడంతో శని వారం వైసిపి నాయ కులు సంబరాలు జరు పుకున్నారు. 2024లో జరిగే అసెంబ్లీ ఎ వైకాపా పుట్టపర్తి నియోజకవర్గం అభ్య ర్థిగా, రెండవసారి ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఇదుపులపా యాలో,ఖరారు చేశార న్నారు. ఈ సందర్భం గా కన్వీనర్ రాజు నాయుడు ఆధ్వ ర్యంలో శనివారం వైకాపా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, టపాసు లు కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపు కున్నారు. తమ నాయకుడు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డికి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం సంతో షమన్నారు. మండలంలోని, నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు శ్రీధర్ రెడ్డి ని, అఖండ మెజార్టీతో గెలిపించి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని నాయకులు తమ ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి దామోదర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణా రెడ్డి, అగ్రి బోర్డ్ చైర్మన్ లక్ష్మిరెడ్డి, ఆనంద్ రెడ్డి, బాబ్జాన్, అంజనప్ప, రామంజి, శివారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆదినా రాయణ, ఇదాయత్తుల్లా, తోపాటు పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### అధిష్టానంతో చర్చించి

## భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తా

### - ఎమ్మెల్యే టికెట్టు గాని, ఎంపీ టికెట్టు గాని ప్రకటించాలని డిమాండ్

### - మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** టికెట్టు కేటాయింపులకై అధిష్టానంతో చర్చించిన తరువాతనే తన భవిష్య త్తు కార్యాచరణను ప్రకటిస్తానని మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప అన్నారు. ఆయన తన నివాసంలో కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆయన పుట్టపర్తి నియోజకవర్గ టికెట్టును కేటాయించవలసిందిగా అధిష్టానాన్ని కోరడం జరిగింది. అయితే ఆ టికెట్టును పల్లె సింధురారెడ్డికి అధిష్టానం కేటాయించడంతో ఆయన మనస్థాపం చెంది కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ఆవిర్భావం నుంచి తెలుగుదేశంలోనే ఉన్నానని, చంద్రబాబుకు అత్యంత సన్నితుడిగా మెలిగి రాజకీయం నడిపానని అయితే తనకు పుట్టపర్తి టికెట్టును కేటాయించకపోవడం బాలా బాదకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బిసి కులాలకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించగా చేనేత కులానికి చెందిన నాకు టికెట్టు కేటాయించకపోవడం చాలా శోచనీయమన్నారు. తనకు పుట్టపర్తి టికెట్టు కాని, లేదా హిందూపురం ఎంపీ టికెట్టు గాని కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఒకటి రెండు రోజుల్లో తాను చంద్రబాబునాయుడును కలుస్తానని అక్కడ నుండి వచ్చిన సమాధానాన్ని బట్టీ తన కార్యాచరణాన్ని రూపొందించుకుంటానని, వారి నిర్ణయాన్ని బట్టీ పార్టీలో కొనసాగాలా లేదా ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలన్న నిర్ణయాన్ని ప్రకటిస్తానని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు కార్యాకర్తలు ఇండిపెండెం ట్‌గా పోటీ చేయాలని ఆయనను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు, బుక్కపట్నం, ఒడిసి నాయకులు పాల్గొ న్నారు.

## కుటాల్లపల్లి తండాలో బోరుబావి ఏర్పాటు

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మేజర్ పంచాయతీలోని కుటాలపల్లి తండాలో తాగునీటి కోసం ప్రజలు గత పది రోజు లుగా ఇబ్బం దులు పడుతున్నారు. తాగునీటి సమస్యను మేజర్ పంచాయతీ సర్పంచ్ రమావత్ భారతి బాయి దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచ్ స్పందిస్తూ శనివారం గ్రామంలో నూతనంగా బోరుబా విని తవ్విం చారు. దీనితో పుష్కలంగా నీరు పడినట్లు తెలిపారు. తాగునీటి సమస్యపై తక్షణం స్పందించి బోరుబావని తవ్వించిన సర్పంచుకు తండావాసులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# నెమలి వాహనంపై విహరించిన చంద్రమౌళీశ్వరుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం లో వెలసిన శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి మూడో రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా నెమలి వాహనంపై విహరిస్తూ ప్రజలకు దర్శనమిచ్చారు. సప్తమి శనివారం వేకువ జామునే ఆలయ అర్చకులు విరుపాక్షి గవి మఠంలో వెలసిన శ్రీ గవి సిద్దేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, అనంతరం విశేష పూజలు ఆచరించారు. ఉత్సవాల్లో భాగంగా గవి మఠం పీఠాధిపతులు శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ మరియు మేనేజర్ చిట్టెమ్మ పర్యవేక్షణలో రాత్రి 8గంటలకు శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ మూర్తిని సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి పీఠాధిపతుల పర్యవేక్షణలో మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామి



మూల మూర్తిని ఊరేగింపుగా తీసుకెళ్లి గవి మఠం ప్రాంగణం వద్ద నెమలి వాహనంపై కొలువుది దీర్చారు. అక్కడ చంద్రమౌళీశ్వర స్వామి వారికి విశిష్ట పూజలు జరిపి, బాణసంచా పేల్చుతూ గవి గజలక్ష్మి ( ఏనుగు ) ముందుకు సాగగా మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామి వారిని ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగించారు. తదనంతరం ఉత్సవ మూర్తిని తిరిగి గవి మఠం ప్రాంగణానికి చేర్చారు. నెమలి వాహనంపై ఊరేగుతున్న చంద్రమౌళీశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో గవి మఠం ఉత్తరాధికారి శ్రీహరి బసవ రాజేంద్ర స్వాములు, మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, సిబ్బంది మధుబాబు, నారాయణస్వామి, వెంకటేశులు, కరిబసీ, రఘు, గణేష్, వీరశైవ సంక్షేమ సంఘం ప్రతినిధులు పెద్ద వీరప్ప, ఎంపీ. మల్లికార్జున, శంకర్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి వైసిపి అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి..



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్:** ప్రస్తుత పుట్టపర్తి శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి మరొకసారి వైసీపీ అభ్యర్థిగా పేరు ఖరారు చేసి ప్రకటించింది. శనివారం ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని ప్రకటించింది. శ్రీధర్ రెడ్డికి టికెట్ వస్తుందని ముందు నుంచి ఊహిం చారు. కొంతమంది ఆ పార్టీలోని నాయకులు దుద్దుకుంటకు టికెట్ ఇవ్వరాదని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి పలువురు ఆయనకు ఈసారి టికెట్టు ఇవ్వరాదని ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధిష్టా నం చివరికి దుద్దుకుంట పేరునే ఖరారు చేసింది. దీంతో ఆయన అనుచరులు ఆ పార్టీ శ్రేణులు హర్షం వెల్లబుచ్చారు. టిడిపి తరపున పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు పల్లె సింధూర రెడ్డిని ఖరారు చేసిన విషయం తెలిసిందే. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు పేరు ఖరారు అయింది. కాంగ్రెస్ పార్టీ తరపున కూడా పలు ఆశావాహులు టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఆ పార్టీ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది.

## వివిధ విభాగాలను సందర్శించిన జేఎన్టీయూ ఉపకులపతి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** అనంతపురం జేఎన్టీయూ విశ్వవిద్యాలయం రీసెర్చ్, డెవలప్ మెంట్ డైరెక్టరేట్ ఆద్వర్యంలో పరిశోధన సమీక్ష సమావేశం జరుగు తున్న వివిధ విభాగాలను



ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్ శ్రీనివాస రావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపకులపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి పరిశోధన సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా గత సమీక్ష సమావేశానికి, ఈ సమీక్ష సమావేశానికి పరిశోధక విద్యార్థుల వర్క్ డెవలప్ మెంట్ ను సమీక్షిస్తామని తెలిపారు. సమీక్ష సమావేశాలకు ప్రతి విభాగంలో వివిధ కమిటీలను ఏర్పాటు చేశామని, వారి ఆద్వర్యంలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భం గా సైన్సు బ్లాక్, కంప్యూటర్ సైన్సు విభాగం, ఎంబీఏ విభాగం, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ విభాగం, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ విభాగం, కంప్యూటర్ సైన్సు ఇంజినీరింగ్ విభాగం మెకానికల్ విభాగం, సివిల్ విభాగం విభాగాలను సందర్శించి పరిశోధన విద్యార్థులకు ఉపకులపతి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ , వివిధ విభాగాల ఆచార్యులు, వివిధ విభాగాల హెచ్ఓడి లు పాల్గొన్నారు.

# మడకశిర వైకాపా అభ్యర్థిగా ఈరలక్కప్ప..

### - నిరుపేద కూలికి దక్కిన వైకాపా టికెట్

**మడకశిర మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గం అసెంబ్లీ వైకాపా అభ్యర్థిగా గుడిబండ మండలం ఫలారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈరలక్క ప్పను పార్టీ ప్రకటించడం జరిగింది. సామాన్య కుటుంబానికి చెందిన ఈరలకప్పను మడకశిర వైకాపా అభ్యర్థిగా ప్రకటించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైకాపా లో సామాన్యులకు సైతం ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తారని అనడానికి ఇది నిదర్శనం అని పేర్కొం టున్నారు. సౌమ్యుడు మృదుస్వభావి నిష్టాగరిష్టుడు అయిన ఈరల కప్పను అనూహ్యంగా అధిష్టానం మడకశిర వైకాపా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేయడం విశేషం. అసమ్మతి నేతలు అందరూ స్థానిక ఎమ్మెల్యేను వ్యతిరేకించి అతనికి తప్ప ఎవరికి టికెట్ ఇచ్చినా కలసి పని చేయడానికి నిర్ణయించుకోవడంతో ఓ సందర్భంలో స్థానికేతు రుడికి ఇవ్వాలని ఆలోచించినా చివరి క్షణంలో స్థానికుడైన గుడిబండ మాజీ సర్పంచ్ ఈరలకప్ప ను అదృష్టం వరించడం పార్టీ శ్రేణుల్లో ఎంతో ఉత్సా హాన్ని నింపింది. గత జనవరి మాసంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మడకశిర నియోజక వర్గం సమన్వయ కర్తగా నియమిం చడంతో అప్పటినుండే నియోజకవర్గం లోని గ్రామాలలో జరుగుతున్న పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాల్లో



సైతం చురుకుగా పాల్గొంటూ ఎన్నికల ప్రచారానికి సైతం శ్రీకారం చుట్టారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ 25 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను సైతం పార్టీ ప్రకటించడం ఆ జాబితాలో వైకాపా అభ్యర్థిగా ఈరల కప్పను పార్టీ అధినేత జగన్ ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో మరింత ఆనందం వెల్లివిరిసింది. అభ్యర్థిగా ఈరల క్కప్ప పేరు ప్రకటన వెలువబడిన వెంటనే పార్టీ నాయకులు, శ్రేణులు ఆయన అనుచరులు మడకశి రలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బాణాసంచా పెల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఈరల క్కప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో పేద ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామాలలో ఇంటింటా పర్య టించి వాటిని వివరిస్తూ పార్టీ పటిష్టపరిచి రానున్న ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేయడంతో పాటు రెండవ సారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి తాను అహర్నిశలు కష్టపడి పనిచేస్తా నని ఆయన ఈ సందర్భంగా పాత్రికేయులకు తెలియజేశారు. అవినీతి రహితంగా నిజాయితీగా జగన్ ఆశయ సాధన కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాకు టికెట్ ప్రకటించిన నేపథ్యంలో డాక్టర్ తిప్పేస్వామి అనుచర వర్గం కూడా కలిసి వచ్చి పనిచేయాలని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువల ద్వారా చెరువులన్నిటికీ నీరు అందిస్తానని, పరిశ్రమల ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకుం టామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శివకుమార్, నేతలు రంగే గౌడు, కాంత రాజు, కన్వీనర్ పుట్టకామప్ప పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి , శెట్టూరు, రాయదుర్గం

## ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు రిజిస్ట్రేషన్ చేసుకోండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రభుత్వం 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల మంజూరుకు ఆదేశాలు జారీ చేసిందని, అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థులు నవశకం లాగిన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ, సాధికారత అధికారి మధుసూదన్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతున్న పిల్లలు అర్హులని తెలిపారు. సచివాలయ ఇన్ఫెర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, వార్డ్ ఎడ్యుకేషన్ లేదా ప్రాసెసింగ్ సెక్రటరీ ద్వారా నవ శకం లాగిన్ లో పదవ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నమోదు చేసుకున్న దరఖాస్తులను ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్లు ఏప్రిల్ 20 తేది లోపు ఆమోదించాలని తెలియజేశారు.

## ఈవీఎంలపై అవగాహన

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చినగానిపల్లి పంచాయతీ ఈడిగవారిపల్లి గ్రామంలో శనివారం ఓటర్లకు ఈవీఎంలపై తహసిల్దార్ రామనాథ్ రెడ్డి అవగాహన కార్య క్రమం ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామనా థరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. డమ్మీ ఈవీఎంతో ఓటు ఏ విధంగా వేయాలి అనే దానిపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఈశ్వరయ్య, రెవెన్యూ సిబ్బంది గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.



## సత్య సాయి జిల్లాలో..

# ఇరు పార్టీల అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక ఓకే

**-మోగిన ఎన్నికల నగరా**

**-ఇక మిగిలింది ప్రచార సమరశంఖమే**

**ధర్మవరం మేజర్ న్యూస్** సత్య సాయి జిల్లాలో శాసనసభ పార్లమెంటు అభ్యర్థుల ఎంపిక ఘట్టం దాదాపుముగిసింది. వీటికి తోడు ఎన్నికల నగరా కూడా మో గడంతో ఇరు పార్టీల అభ్యర్థులు అమీ తుమీ తోలుచుకోవడానికి సన్నద్ధమయ్యారు. ఇప్పటికే ముందుగా ప్రకటించిన అభ్యర్థులు ఓటరు బాట పట్టగా తాజాగా మిగిలిన అభ్యర్థుల జాబితాను ప్రధాన పార్టీలు విడుదల చేయడంతో ఎన్నికల శంఖారావం పూరించడంతో ఇక రాజకీయ వేడి పెరగనుంది. జిల్లాలో ఆరు అసెంబ్లీ స్థానాలతో పాటు రాప్తాడు లోని మూడు మండలాలు సత్యసాయి జిల్లా పరిధిలోకి వస్తాయి. సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం వైసిపి పార్టీలు తమ బలాలను నిరూపించుకోవడానికి సై అంటే సై అంటున్నారు. ఇప్పటికే కొందరు అభ్యర్థులు పట్టణ గ్రామాల బాట పట్టి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తాజాగా ఇరు పార్టీలు అసెంబ్లీ అభ్యర్థులను దాదాపు ఎంపిక చేయడంతో ప్రచార పర్వానికి సన్నద్ధమవుతున్నారు. ఈసారి అసెంబ్లీకి మహిళా అభ్యర్థులను అధికంగా నిలబెట్టడం సత్యసాయి జిల్లాలో ఓ ప్రత్యేకతను సంతరించుకుంది.

ప్రస్తుతం అసెంబ్లీకి పోటీపడుతున్న వారిలో టిడిపి తరఫున హిందూపురం నుంచి నందమూరి బాలకృష్ణ, పెనుగొండ నుంచి సవిత, రాప్తాడు నుంచి పరిటాల సునీత, కదిరి నుంచి కందికుంట యశోదా దేవి, పుట్టపర్తి నుంచి పల్లె సింధూర, మడకశిర నుంచి డాక్టర్ మసాలా సునీల్ కుమార్, ధర్మవరం నుంచి టిడిపి పొత్తుతో బిజెపి తరఫున గోనుగుంట సూర్యనారాయణ పోటీ చేయనున్నారు. అయితే గోనుగుంట్ల సూర్యనారాయణ ను భారతీయ జనతా పార్టీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున హిందూపురం నుంచి దీపిక, పెనుగొండ నుంచి ఉషా శ్రీ చరణ్, రాప్తాడు నుంచి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, కదిరి నుంచి మక్బూల్ బాషా, పుట్టపర్తి నుంచి శ్రీధర్ రెడ్డి, ధర్మవరం నుంచి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మడకశిర నుంచి ఈర లక్కప్పలు పోటీ చేస్తున్నారు. సత్యసాయి జిల్లా నుంచి ఇరు పార్టీల నుంచి 6 మంది మహిళా అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వీరిలో తెలుగుదేశం పార్టీ తరఫున ఏకంగా నలుగురు మహిళలు పోటీలో ఉండగా వైసీపీ తరఫున ఇద్దరికి మాత్రమే అధిష్టానం కల్పించింది. ఈ 6 మంది మహిళల్లో అసెంబ్లీ తలుపు తట్టే అవకాశం లభిస్తుందో వేచి చూడాలి మరి.

**ఇక మిగిలింది ప్రచార పర్వమే...**

జిల్లాలో ప్రధానంగా ఇరు పార్టీల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఈసారి ఎలాగైనా గెలిచి అసెంబ్లీలో తమ సత్తాను చాటుకోవాలని ఇరు పార్టీల అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున మొదటిదపా విడుదల చేసిన జాబితా లో ఉన్న నందమూరి బాలకృష్ణ, పరిటాల సునీత, సవితమ్మ, డాక్టర్ సునీల్ కుమార్ లకు మాత్రమే అవకాశం దక్కగా వీరిలో పరిటాల సునీత జాబితా విడుదల చేసినప్పటి నుంచి ప్రచారంలో దూసుకుపోతున్నారు. భారీ ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వలసలను ఆహ్వానిస్తూ తనదైన శైలిలో ప్రచారంలో ముందుంటున్నారు. బాలకృష్ణ మాత్రం ఒకటి రెండు రోజులు మాత్రమే నియోజకవర్గంలో ఉండి తిరిగి వెళ్ళిపోయారు. సవితమ్మ కూడా ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటున్నారు. క్యాంటీన్ల ద్వారా పేద ప్రజలకు మరింత చేరువవుతున్నారు. డాక్టర్ సునీల్ కుమార్ కూడా స్థానిక టిడిపి నాయకుల సహకారంతో ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు.తాజాగా రెండు రోజుల క్రితం విడుదల చేసిన టిడిపి రెండవ జాబితాలో కందికుంట యశోదా దేవి పల్లె సింధూర అవకాశం దక్కగా ఇరువురు కుటుంబ సభ్యులు నెల రోజుల ముందు నుంచే ప్రచారం లో మునిగి తేలారు. కదిరిలో కందికుంట వెంకటప్రసాద్ కు బదులు ఆయన సతీమణి కందికుంట యశోదా దేవినీ పుట్టపర్తిలో పల్లె రఘునాథ్ రెడ్డికి బదులుగా ఆయన కోడలు పల్లె సింధూర అధిష్టానం ఎంపిక చేయడంతో ప్రస్తుతం వీరిద్దరూ మహిళా అభ్యర్థులు కూడా ఎండను సైతం లెక్కచేయకుండా ప్రచార పర్వంలో మునిగిపోయారు.

వైసీపీ తరఫున మొదటి విడతగా కదిరి నుంచి మగ్బూల్ బాషా పెనుగొండ నుంచి ఉషాశ్రీ చరణ్ ఎంపిక చేయగా వీరిద్దరు కూడా దాదాపు నెల రోజుల నుంచి ఓటరు చుట్టూ తిరుగుతూ తమ అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరుతున్నారు. తాజాగా ధర్మవరం నుంచి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రాప్తాడు నుంచి ప్రకాష్ రెడ్డి పుట్టపర్తి నుంచి శ్రీధర్ రెడ్డి మడకశిర నుంచి ఈరా లక్కప్ప, హిందూపురం నుంచి దీపిక లను శనివారం ఎంపిక చేశారు. వీరిలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రకాష్ రెడ్డి శ్రీధర్ రెడ్డి ఈర లక్కప్పలు అధిష్టానం సూచన మేరకు ఇప్పటికే ప్రచార పర్వంలో దూసుకుపోతుండగా హిందూపురం నుంచి దీపిక ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు. .

## 11 కెవి విద్యుత్ వైర్లకు

# తగులుతున్న చెట్ల కొమ్మలు

**- తొలగించమని చెప్పినా పట్టించుకోని లైన్మెన్**

**- ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులు...**

**- విద్యుత్ శాఖ అధికారులా ? లైన్మెన్ రామాంజనేయులా ?**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ కాలనీ, కథలగిరి నందు 11 కె.వి విద్యుత్ వైర్లు మరియు వీధి స్తంభాల లైన్లకు చెట్టు కొమ్మలు తగులుతున్నాయి. చెట్లు కొమ్మలు కొట్టించమని గత మూడు నెలల నుంచి ఆ ఏరియా లైన్ మ్యాన్ రామాంజనేయులకు చెబుతున్న పట్టించుకోవడం లేదు, గతంలో గుంతకల్లు పట్టణంలోని ధోనిముక్కల రోడ్డులో ఒక ఇంటి వారు చెట్లు విద్యుత్ వైర్లకు తగులుతున్నాయని కొట్టు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు చెట్టుకొమ్మలు తగిలి ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఈ సంఘటనను తెలుసుకొని కాలనీవాసులు వారే చెట్టును కొట్టడానికి భయపడుతున్నారు. చెట్లు కొట్టించమని లైన్మెన్ రామాంజనేయులు చెప్పిన పట్టించుకోవడం లేదని, తాము రోజు కూలి పనులు చేసుకునే వారమని మేము పనులకు వెళితే పిల్లలు ఇంటి దగ్గరే ఉంటూ చెట్ల కింద ఆడుకుంటుంటారు ఏదైనా ప్రాణా నష్టం జరిగితే లైన్మెన్ రామాంజనేయులు బాధ్యత వహిస్తారా లేక విద్యుత్ శాఖ అధికారులు బాధ్యత వహిస్తారా అంటూ కాలనీ ప్రజలు అంటున్నారు. కనీసం ఇప్పుడైనా విద్యుత్ శాఖ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి ఎవరికి ఎలాంటి ప్రాణం నష్టం జరగకుండానే చెట్టు కొమ్మలను తొలగించి విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.



## పరీక్షల విధులకు హాజరుకాని హెచ్ఎంలు,

# టీచర్లపై యాక్ట్ -25 అమలు చేస్తాం

**– డీఈఓ బి. వరలక్ష్మి, ఏసి గోవింద నాయక్ హెచ్చరిక**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఈ నెల 18వ తేదీ నుంచి 30 తేదీ వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు, ఓపెన్ స్కూల్ పరీక్షల విధులకు డిఓలు,సిఎస్ లు, ఇన్విజిలెటర్లుగా ఉత్తర్వులు అందుకున్న , హెచ్ఎంలు , టీచర్లు యధావిధిగా విధులకు హాజరు కావాలని డీఈఓ బి. వరలక్ష్మి , ఏసి గోవింద నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా అనారోగ్య కారణాలతో డిఈఓ అనుమతి, పరీక్షలు విభాగం అనుమతి ద్వారా పరీక్షల విధులకు మినహాయింపు పొందిన వారు మినహా మిగిలిన వారంతా విధులకు హాజరుకావాలని, లేనిపక్షంలో యాక్ట్ -25 ప్రకారం గా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున ఉత్తర్వులు అందుకున్న ప్రతి ఒక్కరు విధులకు హాజరుకావాలని ఆదేశించారు.

## అమల్లోకి ఎన్నికల నిబంధనలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలతో పాటు రాష్ట్ర అసెంబ్లీకి సంబం ధించి ఎన్నికల కమి షన్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల అధి కారులు ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నిబంధనలను అమలు లోకి తెచ్చారు. ఎన్ని కల అధికారుల సూచ న మేరకు అధికారులు అన్ని రకాల విగ్రహా లకు మూసుగు వేశా రు. అలాగే గోడలపై ఉన్న అధికార పార్టీలకు సంబం ధించిన గోడపత్రికలను తొలగించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఉండాలని ఎన్నికలు అధికారులు తెలిపారు.

## గొర్రెల కాపరి మృతి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మించలవారికోట గ్రామానికి చెందిన గొర్రెల కాపరి సత్య నారాయణ (38) శుక్రవారం రాత్రి ఆటో బోల్తా పడిన సంఘ టనలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. సత్యనా రాయణ గొర్రెలు, మేకలను పాలకు మేపుకోవాలని కందు కూరు గ్రామం నుండి తన గ్రామానికి ఆటోలో వేసుకుని పోతుండగా ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా నిర్లక్ష్యంగా నడపడం వలన ఆటో క్యాబిన్ పై కూర్చున్న సత్యనా రాయణ అదుపు తప్పి కిందపడి తలకు, వీపుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ధరణిబాబు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



# పది పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**-అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రేపటి నుంచి ( సోమవారం ) మార్చి 30 వరకు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ మండల అధ్యక్షులు హారున్ రషీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హారూన్ రషీద్ విలేకరులతో మాట్లాడారు. ప్రతి పరీక్షా కేంద్రాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి, ఇలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 142 పరీక్షా కేంద్రాల్లో 40,063 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, వారికి అవసరమైన వసతులు అందుబాటులో ఉంచాలని కోరుతున్నట్లు తెలిపారు. నాడు నేడు పనులు జరుగుతున్న అత్యధిక ప్రభుత్వ బడుల్లో అసౌకర్యాలు చోటు చేసుకున్నట్లు గుర్తు చేశారు. పరీక్షా కేంద్రాల్లో గాలి, వెలుతురు ఉండే విధంగా జాగ్రత్తలు పాటించాల్సి ఉందన్నారు. నేలపై కాకుండా పరీక్షలు రాసేందుకు డెస్కులు, బెంచీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వేసవి ఎండల నేపథ్యంలో మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉంచాలని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం వేళకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రాథమిక వైద్యం కోసం అవసరమైన ఏర్పాట్లు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పెండింగ్ ఫీజుల పేరుతో హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారని, అలాంటి విద్యాసంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు రఫీ, శివ, వంశీ, సుధీర్, అనిల్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోషణ పక్వాడ వారోత్సవాలు

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ పక్వాడ వారోత్సవాలు సిడిపిఓ వరలక్ష్మి, కోఆర్డినేటర్ లక్ష్మి , సూపర్వైజర్ గంగాదేవి ఆధ్వర్యంలో వారో త్సవాలు ఘనంగా నిర్వహించారు. మహమ్మదాబాద్ సెక్టార్ పరిధిలోని మహమ్మదాబాద్, జేకేపల్లి, పంచాయతీలోని అన్ని అంగ న్వాడి సెంటర్ లో పోష ణ పక్వాడ ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిడిపిఓ వరలక్ష్మి మాట్లాడు తూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో మంచి పౌష్టికాహారం అందిం చాలని ఉద్దేశంతో కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అంగ న్వాడి కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిని, బాలిం తలకు ప్రత్యేకంగా మంచి పౌష్టికాహారం అంగన్వాడి కార్యక ర్తల ద్వారా అందిస్తుంద న్నారు. రక్తహీనత తో బాధపడుతున్నవారికికోడిగుడ్లు, బాలామృతం పోష కాహారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య విద్యార్థుల విజయదుందుభి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియాడ్ రెండవ లెవెల్ పరీక్ష ఫలితాల్లో అనంతపురం జోనుకు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు విజయదుందుభి మోగించారని శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. శనివారం స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం సి, ఎం బ్యాచ్ డేస్ కలర్ క్యాంపస్లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏటీఎం సుబ్బారెడ్డి హాజరై మాట్లాడుతూ ఇంటోస్ రెండవ లెవెల్లో ఏటీపీ 3కి చెందిన బి నవదీప్, ఏటీపీ 1కి చెందిన టీ. చరిత, సీబీఎస్సీ కి చెందిన పూర్వజ్ రామ్, కే ఎల్ డి బ్రాంచ్ కి చెందిన మనస్విని మొతంగా నలుగురు విద్యార్థులు గ్రాండ్ ప్రైజెలు కింద లాప్ టాప్ లు,13 మంది కి మొదటి బహుమతి, 21 మంది విద్యార్థులకు రెండవ బహుమతి 15 మంది విద్యార్థులకు మూడవ బహుమతి 25 మంది విద్యార్థులకు నాలుగవ బహుమతి 43 మంది విద్యార్థులకు 5వ బహుమతి 60 మంది విద్యార్థులకు స్పెషల్ ప్రైసులు 620 మందికి కాన్సోలేషన్ ప్రైస్ లు 690 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ 4716 మందికి మెరిట్ సర్టిఫికెట్లు మొత్తంగా 6477 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు మిఠాయిలు పంచి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యదక్షత ఏకాగ్రత , అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం వలన ఇంతటి ఘన విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ విజయానికి తగిన తోడ్పాటును అందించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, షమీనా ఖాన్, తబసుమ్ , వెంకటేష్, కలందర్,శాంత,పర్వీన్ భాను,నేత్రావతి, ఈర్షద్,శ్రీదేవి, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, శ్రీనివాస్, నాగభూషణ్, డీన్లు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పట్టుదలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

**– జేఎన్టీయూ ఉపకులపతి జి వి ఆర్ శ్రీనివాసరావు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జేఎన్టీయూ విశ్వవిద్యాలయము లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను పరిపాలన భవనములో శనివారం ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఉపకులపతి ఆచార్య జి. వి.ఆర్. శ్రీనివాస రావుతో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడు తూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు, పొట్టిశ్రీరాములు, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవాడని, మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అన్నారు. పొట్టి శ్రీరాములు స్వాతంత్ర్యం పోరాటంలో ప్రముఖ పాత్ర వహిం చడంతో పాటు మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని, సబర్మతి ఆశ్రమంలో శ్రీరాములు సేవ చరిత్రాత్మకమైనదని, పొట్టి శ్రీరాములు స్వాతంత్ర్యం పోరాటంలో ప్రముఖ పాత్ర వహించడం తో పాటు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం తేవ దం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలు సైతం పణంగా పెట్టిన వ్యక్తి అని కొనియాడారు. పొట్టి శ్రీరాముల విశిష్ట వ్యక్తిత్వం, పట్టుదల ప్రతి ఒక్కరు అలవరుచుకోలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య యం.విజయకుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ , యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య వి.సుమలత , ఆచార్య ఇ. కేశవ రెడ్డి , ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య జి.వి. సుబ్బా రెడ్డి , ఆచార్య పి. సుజాత, ఆచార్య పద్మ సువర్ణ , ఆచార్య సురేష్ బాబు , ఆచార్య కిరణ్మయి , ఆచార్య యన్. విశాలి, మాజీ ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన, మాజీ ఆచార్యులు వి. శంకర్ , కళాశాల ప్రిన్సిపాల్ యస్.వి. సత్యనారాయణ, డాచార్య కే. మాధవి, డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి , డాక్టర్ ఓం ప్రకాష్ , యూనివర్సిటీ డి.ఆర్.లు, ఎ.ఆర్.లు, భోధన, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృ శిశు మరణాలు జరగకుండా చూడాలి

**– జిల్లా వైద్య అధికారి ఎస్ వి కృష్ణారెడ్డి**



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మాతృ శిశు మరణాలను శ్రీ సత్యసాయి జిల్లాలో ఎక్కడ మాత్రం శిశు మరణాలు జరగకుండా చూడాలని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, ఎస్వీ కృష్ణారెడ్డి కోరారు. శనివారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో డా" ఎస్.వి.కృష్ణా రెడ్డి ఆద్వర్యం లో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా"డి.కృష్ణయ్య మాతృ , శిశు మరణాల డిస్ట్రిక్ట్ సబ్ కమిటీ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో మొత్తం శిశు మరణాలు 8 కాగా జనవరి నెల లో నాలుగు ఫిబ్రవరి. నాలుగు మాత్రుమరణం ఒకటి జరిగినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా మాత్రుమరణం సోమందేపల్లి ఒకటి శిశు మరణాలు – బత్తలపల్లి ఒకటి కనగానపల్లి రెండు గాండ్లపెంట. రెండు, రామగిరి. ముది గుబ్బ. పేరూరు. ఒక్కొక్కటి ఈ పి.హెచ్.సి లలో మాతృ మరియు శిశు మరణాలు జరిగాయి. మాతృ, శిశుమరణాలు జరిగిన పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్స్ సంబంధించిన పర్యవేక్షణ సిబ్బంది, ఆరోగ్య కార్య కర్తలు, ఆశా కార్యకర్తలు అంగన్ వాడి కార్యకర్తలు ప్రతి ఒక్కరికీ సమన్వయ పరిచి లోటుపాట్లను గుర్తించి వాటిని ఎలా సవరించాలనే విషయాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. జరిగింది. మనందరి ధ్యేయం ఒక్కటే నని ఏ తల్లి జన్మనిస్తూ – మరణించ కూడదని ఏ బిడ్డ జన్మి స్తూ – మరణించ కూడదని అనే సూక్తిని ప్రతి ఒక్కరికీ తెలిసుండాలని డి. ఐ . డా" కృష్ణయ్య పిలుపు నిచ్చారు. అదే విధంగా డిప్యూటీ డి.ఎం.హెచ్. ఒ శ్రీమతి మంజువాణి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో పీడియాట్రీసియన్ డా" జోవెల్ వెస్లీ, గైనకాలజిస్ట్ మహబూబ్ చాంద్ డి.పి.హెచ్.ఎన్. వీరమ్మ , ఐసిడియస్ పి.డి. లక్ష్మి కుమారి , 108, శ్రీ అబ్దుల్ హుస్సేన్, హెల్త్ ఎడ్యుకేటర్ చంద్ర నాయక్ పి.హెచ్.సి. వైద్యాదికారులు,పర్యవేక్షక సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యర్తలు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఉద్యోగులకు డిఏలు విడుదలపై హర్షం

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2 డిఎలను,2024 ఏప్రిల్ నెల జీతంతో 3. 64 శాతం డిఏ , 2024 జులై నెల జీతంతో 3.64 శాతం విడుదల చేస్తూ ప్రభుత్వం జీఓ మెస్ నెంబర్ 28 , 30 ఉత్తర్వులు ద్వారా మంజూరు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఓబుళపతి శనివారం హర్షం వ్యక్తంచేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతి ముఖ్యమంత్రి వై .యస్. జగన్ మోహన్ రెడ్డికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో

# మౌలిక వసతులు కల్పించాలి

**– ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18వ తేదీ నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, జిల్లా కోశాధికారి హనుమంతరాయుడు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాలలో 40,063 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు హాజరవుతున్నారని తెలిపారు. అనంతపురం నగరంలోనే 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారని,వాటిలో 20పరీక్ష కేంద్రాలు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయని, 12 పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ విద్యా సంస్థలు ఉన్నాయన్నారు. డీఈఓ ఏ ఒక్క విద్యార్థికి కూడా హాల్ టికెట్ పెండింగ్ పెట్టకుండా సాయంత్రం కల్లా హాల్ టికెట్లు విద్యార్థులకు అందజేయాలని పేర్కొన్నారు. హాల్ టికెట్లు ఇవ్వకపోతే ఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా విద్యాసంస్థల ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ ,నగర నాయకులు హరికృష్ణ ,విశ్వ ,వంశి ,ఆనంద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అమర జీవి పొట్టి శ్రీరాములు జయంతిని నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటా నికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ ఎం ఉమా మోహన్ రెడ్డి, సంస్థ కార్యదర్శి రమ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ప్రాణాలర్పించి అమర జీవి మహా పురుషుడు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూత మైన వాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ మాజీ చైర్మన్ , ఎల్ ఎం మోహన్ రెడ్డి, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## చిలమత్తూరు, కోడూరులో పోలీసు కవాతు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు శనివారం హిందూపు రం డిఎస్పీ కంజాక్షన్, హిందూపురము రూరల్ ఇన్స్పెక్టర్ ఎం ఈరన్న, చిలమత్తూరు ఎస్సై గంగాధర్ , సిబ్బం ది, 131వ బెటాలియ న్ కు చెందిన 70 మంది బిఎస్ఎఫ్ అధికారులు , సిబ్బందితో చిలమత్తూరు మండలములో కవాతు నిర్వహించారు. సమస్యాత్మక ప్రాంతాలైన చిలమత్తూరు మరియు కోడూర్ గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ కవాతు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.

## చిరుధాన్యాలతోనే తల్లి బిడ్డల ఆరోగ్యం క్షేమం

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కల్లూరు గ్రామం నందు కల్లూరు సెక్టార్ పరిధిలోని అగ్రహారం నందు సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో అంగనవాడి కేంద్రాలలో ఎనిమిదవ రోజు పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు బాలింతలకు చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి గర్భం దాల్చినటువంటి మహిళలు పౌష్టిక ఆహార విలువలపై అవగాహన కలిగి సమతుల్యత ఆహారం తీసుకోవడం వలన బిడ్డకు మెరుగైన ఆరోగ్యం అందుతుందని అలాంటప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు లక్ష్మి గౌరీ రమాదేవి శాంతమ్మ గర్భవతులు తదితరులు పాల్గొన్నారు



## దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి టికెట్టు రావడం పట్ల యువకుడి నిరసన



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి టికెట్ ఇవ్వడాన్ని నిరసిస్తూ పట్టణంలోని సత్యమ్మ ఆలయం వద్ద అరగుండు, అర మీసం తీయించుకుని సజ్జల మహేశ్వర రెడ్డి అనే యువకుడు నిరసన తెలిపాడు. శనివారం పట్టణంలోని సత్యమ్మ ఆలయం వద్ద సంఘటన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సొంత మనిషిగా భావిస్తూ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి డ్రైవర్ గా సేవలు అందించానని అయితే ఎమ్మెల్యే తనకు తీరని మోసం చేశాడని మండిపడ్డాడు. నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవ ఏమీ లేదని ఆగ్రహించారు. ప్రభుత్వ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్నాయని అదేదో తానే పథకాలు ప్రవేశపెట్టినట్లుగా ప్రజల ముందు ప్రగాల్భాలు పలుకుతున్నాడు అన్నాడు. ఈ ఐదేళ్లలో ఆయన తన వ్యాపారాలు విస్తరించుకోవడం బిల్డర్ల వద్ద కాంట్రాక్టర్ల వద్ద డబ్బులు గుంజడం ఏ పనికైనా పర్సెంటేజ్ తీసుకోవడం చేస్తూ బాగా డబ్బులు సంపాదించాడే తప్ప ప్రజలకు ఆయన చేసింది ఏమీ లేదన్నారు. తాను టిక్కెట్టు రాకూడదని కోరుకున్నానని ఒకవేళ వస్తే తాను అరగుండు అర మీసం తీసుకుంటానని చెప్పానని చెప్పిన మాటకు కట్టుబడి తాను ఈ విధంగా నిరసన తెలియజేస్తున్నారు. రెండవసారి తిరిగి అధిష్టానం ఆయనకే టికెట్ ఇచ్చిందని ఆయనకు ఎన్నికలలో ఓటు వేసి గెలిపిస్తే పుట్టపర్తి నియోజకవర్గం అధోగతి పాలవుతుందని ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు.

## అమడగూరులో వైసీపీ నాయకుల సంబరాలు



**అమడగూరు, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజ కవర్గ వైయస్సార్ కాంగ్రె స్ పార్టీ ఎమ్మెల్యే అభ్య ర్థిగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ని పార్టీ అధిష్టానం ఇడుపులపాయలో ప్రకటించడంతో శనివా రం మండల వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండలం లోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మండల కేంద్రానికి చేరుకుని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపు కున్నారు. ఈ సంద ర్భంగా జడ్పిటిసి శివ శంకర్ రెడ్డి, వైయస్సా ర్సీపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి లు మాట్లాడుతూ పుట్టపర్తి శాసనసభ్యు లు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గత ఐదు సంవ త్సరాలు కాలంలో కుల మతాలకు, పార్టీ లు కు అతీతంగా పనిచేసి నియోజకవ ర్గంలో అందరి మన్న నలు పొందరున్నారు. అలాగే నియోజకవర్గం లో అన్ని గ్రామాలకు రహదారులతోపాటు, తాగు, సాగునీరు అందించి పేదల గుం డెల్లో గూడు కట్టుకు న్నారన్నారు. అలాంటి వ్యక్తిని రాబోయే రోజుల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించు కుంటే పుట్టపర్తి నియోజకవర్గం సస్య శ్యామలం అవుతుంద న్నారు. ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యక ర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమలుతో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు

తాడిపత్రి మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ శనివారం అమలులోకి రావడంతో తాడపత్రి పట్టణంలోని పలు కూడలిలో ఉన్న రాజకీయ ప్రముఖుల విగ్రహాలకు ముసుగులు వేశారు. అలాగే రహదారులకు ఇరువైపులా ఉన్న టిడిపి, వైసిపి ప్రచార బోర్డులు ఫ్లెక్సీలు తొలగించారు.దేశవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ )అమల్లోకి రానే వచ్చింది. అయితేతాడిపత్రిలో ఏ చిన్న సమస్య జరిగిన రాష్ట్రస్థాయిలో మార్మోగిపోవడం తెలిసిందే ఈ ఎన్నికల లో ఎలక్షన్ కూడా అమలు కావడంతో జరగబోయే ఎన్నికలు కోడ్ అమలును అధికారులు ఏ విధంగా చేపడతారు అనేది ఆసక్తికరంగా మారింది. కయ్యానికి అయినా నాయ్యానికైనా సై అంటే సై సై అని కాలు దువ్వుకునే ఇరువురి రాజకీయ నాయకుల మధ్య అధికారులు కోడ్ అమలును ఏ విధంగా చేస్తారనేది వేచి చూడాల్సిందే.



## జేఎన్టీయూ వీసీకి ఆప్కాస్ ఉద్యోగుల ఆత్మీయ సన్మానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జేఎన్టీయూ నూతన పరిపాలన భవనంలో ఆడిటోరియంలో యూనివర్సిటీలో పని చేస్తున్న అవుట్సోర్సింగ్ (ఆప్కోస్) ఉద్యోగులు అందరిని సెక్షన్ , క్యాడర్ వారిగా పని చేస్తున్న ప్రతి ఒక్కరిని వీసి ప్రొఫెసర్ శ్రీనివాసరావు పరిచయ కార్యక్రమం, ఆప్కా ఉద్యోగుల ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ కార్యక్రమనికి రెక్టర్,రిజిస్ట్రార్ హాజర య్యారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ ఆప్కాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఉద్యోగు ల చేతుల మీదుగా వైస్ ఛాన్సర్ కు ఆత్మీయ సన్మానం చేశారు. యూనివర్సిటీలో పని చేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రాముఖ్య తను, ప్రాధాన్యత వివరిస్తూ పలు సమస్యలను విసికి వివరించారు.అనంతరం కార్యక్రమం లో వైస్–ఛాన్సలర్ మాట్లాడుతూ యూని వర్సిటీ అభివృద్ధిలో ఆప్కోస్ ఉద్యోగుల పాత్ర చాల కీలకం అన్నారు. ఉద్యోగులు అందరూ ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకుని స్నేహ పూర్వక వాతావరణతో పనిచేయాలన్నారు. కొన్ని ఉదాహరణలు ఉద్యోగులు చెప్పారు, కచ్చితంగా ఉద్యోగుల కు మంచి చేసేలా చూస్తాము అన్నారు. రెక్టర్ ప్రొఫెసర్ విజయ కుమార్ మాట్లాడుతూ నేను చాలా మంది ఉద్యోగులు మొదటి కన్నా ప్రస్తుతం బాగా పని చేస్తున్నారు, కానీ ఇంకా బాగా పని చేయాలన్నారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శశిధర్ మాటలాడుతూ ఇంత మంది ఉద్యోగులు ఈవిధంగా ఒకచో కలవడం చాలా పరిణామన్నారు. ఉద్యోగులు ఇంకా బాగా పనిచేయాలి, మంచిగా పని చేస్తున్న వారికి బావిషత్తు కూడా బాగుంటుందని తెలి పారు. ఉద్యోగం తో పాటుగా ఇంకొక్క పని కూడా చేతు జీవితం లో మంచి స్థానం లోకి వెళతారని తెలిపారు. అనంతరం ఉపకుల పతి ప్రొఫెసర్ జి వి ఆర్ శ్రీనివాసర రావుకి అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగులు అంద రూ కలసి శాలువా కప్పి పుష్పగుచం ఇచ్చి జ్ఞాపిక ఇచ్చి సన్మానించారు, అనంతరం ఉద్యోగులతో కలసి గ్రూప్ ఫోటోలు తీసుకొన్నారు. ఈ ఆత్మీయ కలయిక లో జేఎన్టీయూ ఆప్కాస్ ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓబుగారి శిరిష్ రెడ్డి, సెక్రెటరీ డి. వెంకట రాముడు, ట్రెజరర్ డి. రహమతుల్లా, వైస్–ప్రెసిడెంట్ యం. క్రిస్టియ్యా, జాయింట్ –సెక్రెటరీ ఏ. సాయినాథ్, కన్వీనర్ జి. దివాకర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ యం. వెంకట రాముడు, మదూసుధన రెడ్డి, పవన్ కుమార్, రవి శంకర్, శశికళ, లక్ష్మీ దేవి, సంజీవ రెడ్డి, రేష్మ భాను, నగభాస్కర రావు, ప్రభాకర్ నాయక్, కృష్ణ ప్రసాద్, మహమ్మద్ రఫీ, బాలక్రిష్ణ, హరికృష్ణ మరియు ఉద్యోగస్తులు జగన్మోహన్ రెడ్డి, వీరేశ్ కుమార్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, రాఘవేంద్ర, రవిశంకర్ రెడ్డి, జక్క కళ్యాణ్, అనిత, మమత, ప్రతాప్, పద్మావతి, కోటి రాగునాథ్, సరస్వతి తో పాటుగా రెండు వందల మంది ఉంద్యోగులు పాల్గొన్నారు.

## వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల సీట్ల కేటాయింపులో సామాజిక న్యాయం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎంపీ ,ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్ల కేటాయింపులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సామాజిక న్యాయం పాటించారని వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నర్సింహయ్య పేర్కొన్నారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకటించిన 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంటు స్థానాల్లో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీలకు వైసీపీలో ఎంతో ప్రాధాన్యత కల్పించడం జరిగిందని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో కూడా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ వర్గాల ప్రజలకు పెద్దపీటవేశారని, వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్ సిపిని అధికారంలోకి తీసుకొచ్చి మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మీసాల రంగన్న, సైఫుద్దీన్ ,మహిళా నాయకురాలు శ్రీదేవి, కృష్ణవేణి, బండి కళ్యాణి, రూరల్ జెడ్పిటిసి చంద్రకుమార్, రామచంద్ర రెడ్డి, రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొంటే కఠిన చర్యలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో శనివారం నుంచి ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చిందని మండ ల ఎన్నికల అధికా రులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీలకు మద్దతుగా ప్రచారం చేసిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వారికిపై ఎన్నికల కమిషన్ ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారి ప్రవర్తనపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందని హెచ్చరిం చారు.

## వివాహానికి హాజరైన జెసి అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని ఏఎన్ఆర్, సత్యసాయి, బాలాజీ, తదితర కళ్యాణ మండపాలలో శనివారం జరిగిన వివాహ వేడుకల్లో తాడిపత్రి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి జెసి.అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించారు.



## మిట్టపల్లిలో పదవ తరగతి విద్యార్థులు సరస్వతి పూజ..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని మిట్ట పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థులు శనివారం శ్రీ సరస్వతి విగ్రహం పూల మాల వేసి అర్చకులు లక్ష్మీపతి రావు నిర్వ హించారు. త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత కావాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఆర్ రామచంద్రరావు, ఉపాధ్యాయ లు జయ రాజు, జగన్, రామ%శీ%జి నేయులు, జనకమ్మ, మంజుల వాణీ, నరస మ్మ, రాధ, జానకమ్మ , దనమ్మయ్య తదిత రులు పాల్గొన్నారు.

## అగళి పాఠశాలలో సరస్వతీ పూజ

**అగళి మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు శనివారం సరస్వతీ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాఠశాలలో కొలువై ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో పూజించారు. ప్రధానోపాధ్యా యులు వరదరాజులు మాట్లాడుతూ విద్యార్థులు ఇన్ని రోజులు కష్టపడి చదివినారని బాగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సరస్వతి దేవిని అందరూ ప్రార్థించడం జరిగిందన్నారు అదేవిధంగా అగళి పాఠశాలలో పనిచేసే ఈ మధ్యనే బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లిన పూర్వ ఉపాధ్యాయులు అబ్దుల్, చంద్రకళ, సంజీవరాయుడు, అలివేలమ్మ లను శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలకు చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు వరదరాజు లు, ఉపాధ్యాయులు ఉమేష్, నాగేంద్రబా బు, భరత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం పాటించడంలో చరిత్ర సృష్టించారు

## నగర మేయర్ వసీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మాటల్లోనే కాదు ఎమ్మెల్యేలు, ఎంపీల టికెట్లు ఇవ్వడంలోనూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం వైయస్సార్సీపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించే సమయంలో కూడా ముఖ్యమంత్రి గారు ఒకవైపు బీసీని మరోవైపు ఎస్సీ ని, మైనార్టీలను కూర్చోబెట్టుకొని సీట్లు కేటాయించారు అంటే సామాజిక వర్గాల పట్ల ఉన్నటువంటి చిత్తశుద్ధి ఏమిటో అక్కడే కనిపించింది. రాష్ట్రంలో సగం సీట్లు మొత్తం 200 స్థానాలకు గాను 100 సీట్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు టికెట్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కింది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని చెప్పుకుంటూ బీసీలకు మోసం చేస్తోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మాటల్లోనే కాదు టికెట్లు ఇవ్వడంలో కూడా నా ఎస్సీ నా ఎస్టీ నా బీసీ నా మైనారిటీ అని మరోసారి నిరూపించారు. తెలుగుదేశం పార్టీ కమైనార్టీలకు కేవలం మూడు సీట్లు మాత్రమే ఇస్తే వైయస్సార్ పార్టీ ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ఏడు సీట్లు ఇచ్చిన ఘనత దక్కింది. ఇక అనంతపురం తీసుకుంటే అభివృద్ధికి మారుపేరైనటువంటి అనంత వెంకట్రామిరెడ్డికి మరోసారి టిక్కెట్టు ఇవ్వడం అనంతపురం ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు. అనంతపురం అనగానే అనంత అని గుర్తుకు వస్తారు. తన తండ్రి అనంత వెంకట్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యే, రెండుసార్లు ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేసి అనంతపురం అభివృద్ధిలో తనదైన ముద్రవేశారు. ఆయన కుమారుడిగా అనంత వెంకట్రామిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చి నాలుగు సార్లు ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్యేగా, మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. అనంతపురం నియోజకవర్గంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్న అనంత వెంకట్రామిరెడ్డికి టికెట్ ఇవ్వడంతో మా కుటుంబంలోని వ్యక్తికి ఇచ్చినట్లు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు అన్నారు. అనంతపురం అభివృద్ధి ధ్యేయంగా పనిచేసినటువంటి అనంత వెంకట్రామిరెడ్డిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మరోసారి టికెట్ ఇచ్చారని నిరంతరం అనంత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి అనంత వెంకట్రామిరెడ్డి ని మరోసారి గెలిపించి అనంతపురం అభివృద్ధిలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలి అన్నారు.

# గ్రూప్-1 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు

## జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

### సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలకు అనుమతి లేదు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈనెల 17 వ తేదీన నిర్వహించనున్న ఏపీపీఎస్సీ, గ్రూప్ - 1 సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన 33 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద పది మంది తగ్గకుండా పోలీసుల ద్వారా బందోబస్తు చేపట్టామన్నారు. ప్రశ్నాపత్రాల బాక్సులను ఆయా సెంటర్లకు తరలించే సమయంలో సాయుధ పోలీసు బృందాలచే సెక్యూరిటీ నిర్వహిస్తామన్నారు. గ్రూప్-1 పరీక్షకు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందన్నారు. ఆదివారం పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏదైనా ఘటనలు చోటు చేసుకున్నా... పరీక్షలకు వెళ్లొచ్చే సందర్భంలో ఏవేని ఇబ్బందులు కల్గినా అభ్యర్థులు వెంటనే డయల్-100 కు లేదా తన ఫోన్ నంబర్ 9440796800 కు సమాచారం చేరవేయాలని ఎస్పీ అభ్యర్థులను కోరారు. వెంటనే స్పందించి సహకారం అందిస్తామని తెలియజేశారు.

# కామ్రేడ్ తిమ్మయ్య తల్లి వన్నూరమ్మ మృతికి సంతాపం తెలిపిన సిపిఎం నాయకులు



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కామ్రేడ్ తిమ్మయ్య తల్లి వన్నూరమ్మ మృతికి సిపిఎం నాయకులు రంగారెడ్డి, జ్ఞానమూర్తి, కోనంకి రాముడు, విరుపాక్షి సంతాపం తెలిపి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ముందుగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** ఈనెల 18వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు నిర్వహించనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పదో తరగతి పరీక్షలకు మొత్తం 40,063 మంది హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో 142 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని.. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యా హ్నం 12:45 వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఉదయం 08.40 నిముషాల కల్లా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, వివిధమైన ఎలెక్ట్రానిక్ గాడ్జెట్లను అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ప్రశ్నపత్రానికి ఒక క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలన్ని నో మొబైల్ జోన్లుగా ప్రకటించడం జరిగిందన్నారు. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వేసవి నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని.. మంచినీటిని అందుబాటులో ఉంచడంతో పాటు ప్రత్యేకంగా మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లో ఆర్టీసీ బస్ ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. గుర్తించిన రూట్లలో ప్రత్యేక బస్సులు నడవనున్నట్లు వెల్లడించారు. పరీక్షలను ఏడు ఫ్లయింగ్ స్క్వాడ్ల బృందాలు తనిఖీలు నిర్వహిస్తాయని, అనంతపురం నగరంలోని %ఖూ=% ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9441575778 మరియు 9440594773 నంబర్లతో కంట్రోల్ రూం ఉంటుందని వెల్లడించారు. మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ఏపీవోఎస్ఎస్, ఎస్ఎస్సీ, ఇంటర్మీడియెట్ పరీక్షలు జరుగుతాయని.. ఈ పరీక్షలకు 3,749 మంది హాజరవుతారని, వీటి నిర్వహణకు కూడా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. గతేడాది కంటే మంచి పలితాలు వస్తాయని ఆశిస్తున్నట్లు పదో తరగతి పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ను కఠినంగా అమలు చేయాలి



### అన్ని ప్రభుత్వ భవనాలపై ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు, కార్యాలయాల్లో ఉన్న ఫోటోలను తొలగించాలి

### అధికారులంతా ఒక టీంగా పనిచేసి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ (ఎంసిసి) అమలు కఠినంగా చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమలు, తదితర అంశాలపై ఆర్ఓలు, డిఎస్పీలు, ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ, తదితర టీమ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎంసిసి అమలవుతున్న నేపథ్యంలో జిల్లాలో ఎంసిసి, ఎఫ్ఎస్టి, టీమ్లు యాక్టివేట్ కావాలన్నారు. అన్ని ప్రభుత్వ భవనాలపై ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు, కార్యాలయాల్లో ఉన్న ఫోటోలను, ఇతర క్యాలెండర్లను తొలగించాలని ఆదేశించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లలో, రోడ్డు కిరువైపులా, మీటింగ్ ప్రాంతాల్లో అన్ని హోర్డింగులను తొలగించాలన్నారు. అధికారులందరికీ ఎంసిసి వర్తిస్తుందని, ఈ విషయమై క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టతతో తెలియజేయాలన్నారు. వాలంటీర్లు రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన దృష్ట్యా ఎవరూ కూడా పాల్గొనరాదని, ఎవరైనా పాల్గొంటే చర్యలు తీసుకుంటామన్నారు. సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయి సిబ్బందికి ఈ విషయమై తెలపాలన్నారు. వేసవి దృష్ట్యా వాటర్ ట్యాంకర్లు, అంబులెన్సులపై రాజకీయ నాయకుల పేర్లు, ఫోటోలు, పార్టీల రంగులు ఉండకుండా చూడాలన్నారు. జరుగుతున్న కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు. ఎండియు వాహనాలపై ఉండే ఫోటోలను కప్పివేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నుంచి ఎంసిసి అమలు తర్వాత 24 గంటలు, 48 గంటలలో ఏం చేయాలి అనే దానిపై సూచనలు ఉన్నాయని, వాటిని తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. జిల్లాలో ఎపిక్ కార్డుల పంపిణీ పై దృష్టి సారించాలన్నారు. ఎంసిసికి సంబంధించి ఎక్కువ ఫిర్యాదు రావడం జరుగుతుందని, వాటిపై ప్రతిరోజు రిపోర్ట్ లను పంపించాలన్నారు. ఎంసిసికి సంబంధించి 1950 కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, టోల్ ఫ్రీ నెంబర్ నుంచి వస్తున్న ఫిర్యాదులను పంపించడం జరుగుతుందని, వాటికి 24 గంటల్లోగా రిపోర్టులు అందించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వహించాలన్నారు. అధికారులంతా ఒకటీం గా పనిచేసి ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నోడల్ అధికారులు ఉమామహేశ్వరమ్మ, వీర్రాజు, రఘునాథరెడ్డి, భాస్కర్, అప్పాజీ, రసూల్, కుష్బూ కొఠారి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, ఎల్డీఎం సత్యరాజ్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయం అద్దె చెల్లించండి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం 2 గత 34 నెలలుగా అద్దె చెల్లించలేదని నెలకు 7712 రూపాయలు చొప్పున అద్దె చెల్లించేలా మొదట్లో ఒప్పందం జరిగిందని 34నెలలకు సంబంధించి 2,62,208 రూపాయలు అద్దె డబ్బులు చెల్లించవలసి ఉండగా అయితే అందులో కేవలం రూ.30వేలు మాత్రమే అకౌంట్లో జమ చేశారని వైయస్సార్ అధికారం వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ నిర్వహణ కోసం ఇవ్వడం జరిగిందని మా అమ్మగారైనా నాగమ్మ పేరు పైన ఉన్న ఇంటికి తిప్పారెడ్డి పేరుతో మధ్య ఒప్పందం కుదిరించుకోవడం జరిగిందని గత మూడు రోజుల క్రితం మాకు అద్దె చెల్లించవలసిన డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వ భవనంలోకి సచివాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సామగ్రి తరలించేందుకు ప్రయత్నం చేశారు. మాకు చెల్లించవలసిన అద్దే డబ్బులను చెల్లించిన తర్వాత సామగ్రి తీసుకువెళ్లాలని మేము కోరడం జరిగింది. కనీసం మాకు ఇవ్వాల్సిన అద్దె డబ్బులకు సంబంధించి రాతపూర్వకంగా రాయించి ఇమ్మని ఈఓఆర్డి కి కోరిన పట్టించుకోవడం లేదని దీనిపై ఉన్నతాధికారుల స్పందించి మాకు రావాల్సిన అద్దె చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడమైనది.

# నవరత్నాలతోనే పేదలకు లబ్ధి : ఎమ్మెల్యే దుద్దుకుంట

**అమడగూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న చేపట్టిన నవ రత్నాలతోనే నిరుపే దలకు లబ్ధిని పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి పేర్కొ న్నారు. శనివారం మండల పరిధిలోని తుమ్మల సచివాలయ పరిధిలోని గ్రామాలైన పుట్ల వాండ్లపల్లి, ఎగు వతాండ, దిగువ తాండ, మలకవారి పల్లి గ్రామాలలో ఎమ్మె ల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన పలు సంక్షేమ పథకా లు లబ్ధిదారులకు బుక్లెట్లు ను అంద జే శారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజ లు ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డిని గ్రామంలోకి స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చేప ట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు వివరించారు. నవరత్నాల పథకాలు అయినా అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, చేయూత, ఆసరా, తదితర పథకాలు ప్రజలకు అందుతు న్నాయని ఆయా గ్రామస్తులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకు న్నారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే తో మాట్లా డుతూ ప్రభుత్వం అందించే పథకం మాకు నేరుగా తమ ఖాతాల్లో జమ అయి తున్నాయని గ్రామ స్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జడ్పిటిసి శివ శంకర్ రెడ్డి, వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్



సూర్యనా రాయణ రెడ్డి, సర్పంచ్ లు లక్ష్మీ నరసమ్మ, ఆదినారాయణ, సురేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, షబ్బీర్, ఎంపీటీసీలు లక్ష్మీప తి, నాగరాజు, మండల సచివాల కన్వీనర్ జయప్ప, మండల రైతు సంఘం అధ్యక్షులు ధర్మారెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ రంగారెడ్డి, కో కన్వీనర్ లక్ష్మీనారా యణ, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సేవే నాయక్, భాస్కర, హనుమంత్ రెడ్డి, రవీంద్ర నాయక్, తిరుపాల్ నాయక్, మాధవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల కోసమే టిడిపి, జనసేన, బిజెపి పొత్తు

- మీ భవిష్యత్ అభి వృద్ధికై ఆలోచనతో ఆదరించండి
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు ఉమ్మడి కూటమి అని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలి పారు. శనివారం పట్టణంలోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో కంది కుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసా గిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపందుకే రాష్ట్ర అభివృద్ధి ప్రజల ఆకాంక్ష మేరకు మూడు పార్టీలు జతక ట్టాయన్నారు. కదిరి నియోజకవర్గంలో 20 ఏళ్లుగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటు పడ్డా మని, ఊరిపై ఎనలేని అభి మానం ఉందని, రా నున్న రోజుల్లో ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఊరు అభివృద్ధికి పాటు పడ్డా ను అన్నారు. ముస్లిం సామాజిక వర్గం మంచి చెడులను ఆలోచన చేసుకోవా లన్నారు. విషం నింపే కార్యక్ర మాలు చేస్తున్న ముస్లిం సామాజిక వర్గం తిప్పి కొడుతున్నదని గుర్తు చేశారు. ఈ ప్రాంతంపై తనకు ఎనలేని అభి మానం ఉందన్నారు. తమకు ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ అవకాశం కల్పించిం దని గెలుపుకు దోహ దపడాలని విజ్ఞప్తి చేశారు. తన తప్పిదం వల్ల 2014 ఎన్నికల్లో కేవలం ఎనిమిది వంద ల ఓట్లతో చేతులారా చేజార్చుకున్నానని, 2019 ఎన్నికల నిర్వ హించుకోవడంలో క్షేత్రస్థాయిలో మండల, బూత్ కమిటీలు ఏర్పా టు చేయని కారణంగా ఓటమి పాలయ్యా మన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో



వస్తున్న ఈ ఎన్నికల్లో నాయ కత్వం బలంగా ఉందని క్షేత్రస్థాయిలో కమిటీలు పార్టీ ఉందన్నారు. బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి గా కందికుంట యశోద దేవిని గెలిపించా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుల, మతాలను అడ్డం పెట్టుకొని రాజకీయా లు చేసే వారికి గట్టిగా బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. 20 సంవ త్సరాలుగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటుప డ్డాను అని అవకాశం కల్పిస్తే మరింత స్థాయిలో అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. సొంత నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టాలని, స్వా ర్థపూరితమైన రాజకీ యాలు ఏనాడూ చేయలేదన్నారు. డబ్బుతో అధికార పార్టీ నాయకులు ఓటర్లను కొనుగోలు చేస్తారని విజ్ఞతతో ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐదేళ్ల కు ఒకసారి వచ్చే అభ్యర్థులు వస్తుంటా రు పోతుంటారు, స్థిరమైన నాయకత్వం తో ఎవరు పనిచేస్తున్నారో ఆలోచన చేసుకోవాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొ న్నారు.

# పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

## - జట్పిటిసి బసిరెడ్డి అనిత విశ్వనాథ్ రెడ్డి

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** కదిరి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ విజ యం కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జట్పి టిసి అనితా విశ్వనాథ్ రెడ్డి అన్నారు. శని వారం మండల పరిధి లోని అల్లుగుండు, కే.పులకుంట యందు బూత్ కన్వీనర్ లు, గృహసారథులు తో మన బూత్ మనం సిద్ధం కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్ళి, నవ ర త్నాల అమలు తీరు ను వివరించాల న్నా రు. జగనన్న వస్తేనే మళ్ళీ రాష్ట్రం అభి వృద్ధి బాటలో నడు స్తుందని, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖ రరెడ్డి తన యుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి కంటే ఎక్కువగా పాలన అందించారా న్నారు. గ్రామ స్థాయి నుండి ప్రతి ఒక్కరూ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్ గెలు పుకు కృషి చేయాల న్నారు. రాష్ట్ర పాల ఏకలి డైరెక్టర్ దశరథ నాయుడు.జేసియస్ కన్వీనర్ సమీవుల్లా, సర్పంచ్ యూసుఫ్ ఖాన్, మాజీ సర్పంచ్ అక్బర్, నవాజ్ ఖాన్, అదేప్ప, పార్టీ కార్య కర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# డిఏ ప్రకటించటం పట్ల హర్షం

## - వైయస్ఆర్ టీచర్స్ అసోసియేషన్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రెండు డి ఎ లను ప్రకటించటం పట్ల వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి అశోక్ కుమార్ రెడ్డి జి. సుధీర్ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న డి ఏ లను ప్రకటించడం పట్ల ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతని మరోసారి నిరూపించారని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ కూడా ఉద్యోగుల పక్షాన నిలుస్తుందని రాబోయే కాలంలో కూడా ఉద్యోగ ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# వైసీపీలో చేరిన ముద్రగడకు అభినందనలు..

## - జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ముసుగు తొలగించుకొని మీ నిజ స్వరూపాన్ని బయటపెడుతూ.. వైసీపీలో చేరిన ముద్రగడ పద్మనాభం కు అభినందనలు తెలుపుతున్నట్లు జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి అన్నారు. వైసిపి పార్టీ ఆవిర్భావంలో నేను కూడా ఒక వ్యవస్థాపక సభ్యుడిని, అయితే కొన్ని పని వారి కారణాలవల్ల ఇంతకాలం వైసిపి పార్టీకి జగన్ మోహన్ రెడ్డికి సేవ చేయలేకపోయానని పేర్కొన్నారు అన్నారు. మీరు ఇప్పుడు వైసీపీ నాయకులు కదా చిత్తశుద్ధి ఉంటే జగన్మోహన్ రెడ్డికి లేఖలు రాయాలన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు ఇచ్చిన ఉచిత సలహాలు జగన్మోహన్ రెడ్డికి ఇచ్చే దమ్ము ధైర్యం మీకుందా అని జయరాం రెడ్డి ప్రశ్నించారు.

# వైఎస్సార్సీపీకి గ్రామాల్లో అపూర్వ స్వాగతం

- మంచి చేసిన జగనన్నను గెలిపించండి
- శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు.



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో గ్రామాల్లో ప్రజలు పార్టీకి అపూర్వ స్వాగతం పలుకుతున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. యల్లనూరు మండలం కూచివారిపల్లి, బొప్పేపల్లి, వాసాపురం, బుక్కాపురం, ఆరవేడు, కొడవండ్లపల్లి, చింతకాయమంద, గొడ్డుమర్రి, సింగవరం, ఎస్.కొత్తపల్లి, కల్లూరు, దుగ్గుపల్లి, వెంకటాంపల్లి, దంతలపల్లి, నిర్జంపల్లి గ్రామాల్లో నాయకులతో కలసి పర్యటించారు. వైఎస్సార్సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లోని ప్రజల్ని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమం, అభివృద్ధి రాష్ట్రంలో మరోసారి జరగాలంటే వైఎస్ఆర్సిపి "ఫ్యాన్"గుర్తుకు ఓటు వేసి జగనన్నని ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం చాలా గొప్ప విషయమని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ప్రతిపాదించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డికి రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు, ఆలూరు, గన్నె వారి పల్లి కాలనీ, తిమ్మేపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయి ప్రతాపరెడ్డి శనివారం పర్యటించారు. పర్యటనలో భాగం గా ఐదు మంది బాధితులకు 5.90 లక్షల రూపాయలు సిఎంఆర్ ఎఫ్ రిలీఫ్ చెక్కులను బాధితుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. చెక్కులు పంపిణీ అనంతరం బాధితులు కృతజ్ఞతలు చేశారు.

